పాశ్చాత్య దేశాలకు జపాను హెచ్చరిక

REGISTERED No. 1118

అనుబంధము

దినపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA

Founder K. NAGESWARA RAO

Editor S. SAMBHUPRASAD

Vol. 27 } మద్రాసు 30-6-40 ఆదివారము MADRAS, SUNDAY JUNE 30, 1940 { No. 85

రేనో గారికి ప్రమాదము

314767

సిమ్లాలో గాంధి - లిన్‌లిత్‌గో సంభాషణలు

అన్యోన్యభావంతో మూడుగంటలు సంప్రదింపులు

నిన్నరాత్రే మహాత్ముడు సిమ్లానుండి ప్రయాణమగుట

సంభాషణలు మహాత్మునకు సంతృప్తి కలిగింపలేదను సూచన

అధికారుల ప్రకటన

సిమ్లా, జూన్ 29:—

గాంధి లిన్‌లిత్‌గో సంభాషణలు ముగియగనే రాజప్రతినిధి భవనము నుండి ఈ క్రింది అధికారప్రకటన గావింపబడెను:—అన్యోన్యభావంతో సంప్రదింపులు జరుపుటకు సిమ్లాకు రావలయునని రాజప్రతినిధి గాంధిగారికి ఆహ్వానమంపియుండిరి. నేటిదినము ఉభయులు మూడు గంటలకాలము సంభాషణలు జరిపిరి.

(అ. ప్రె.)

ఇది 6-వ సంప్రదింపు

సిమ్లా, జూన్ 29:—

నేటిదినము సిమ్లాలో మధ్యాహ్నము మూడు మొదలు 6 గంటలవరకు రాజప్రతినిధి, గాంధి మహాత్ముడు సంభాషణలు జరిపిరి యుద్ధము ప్రారంభమైన పిమ్మట మహాత్మునితో రాజప్రతినిధి సంప్రదించుట కిది ఆరవ పర్యాయము. పిలో పాసంఘటనములు, వాటివల్ల భారతదేశమునకు కలుగగల మంచిచెడ్డలను గురించియా, యుద్ధ కార్యమునకు కాంగ్రెసువారు ఎంతవరకు సహాయపడెదరను విషయము గురించియా సంభాషణ జరుప రాజప్రతినిధి గాంధిగారిని ఆహ్వానించిరని ఊహింపబడుచున్నది. అంతేగాని ఏయే విషయములు గురించి సంభాషణలు జరిగినవో యాధిగ తెలియదు.

మహాత్మునకు సంతృప్తి కలుగలేదా?

సిమ్లా, జూన్ 29:—

మహాత్ముడు వార్ధానుండి సిమ్లాకు ప్రయాణమైనప్పుడే ఒకదినముకన్న ఎక్కువ కాలము సిమ్లాలో నుండవలసిన అవసరముండదని తలచి ఆ విధముగనే తన కార్యక్రమము నేర్పరచుకొనెను. ఈ కార్యక్రమము ప్రకారము నిన్నరాత్రే మహాత్ముడు సిమ్లా వదలిపోవుటనుబట్టి మహాత్ముడు తలచిన విధముననే ఈ సంభాషణ వారికేమాత్రము సంతృప్తి కలుగజేయ లేదని తోచుచున్నది జిన్నాగారితో సంప్రదింపులు జరుపుటవల్ల గాని, సరళ రాజప్రతినిధితో సంప్రదించుటవల్ల గాని లాభముండదని తలచియే మహాత్ముడు వార్ధాకు ప్రయాణమైనట్లు ఊహింపబడుచున్నది.

కాంగ్రెసు కార్యసంఘ సమావేశము జరుగునా?

సిమ్లా, జూన్ 29:—

కాంగ్రెసు కార్యసంఘసభ్యులందరు వార్ధా వదలిపోయి పిమ్మటనే మహాత్మునకు రాజప్రతినిధి ఆహ్వానమందినదనియు, సంభాషణలవ్యాపి గురించి ఈ ఆహ్వానములో ఎట్టిసూచన లేకుండెననియు, ఈ కారణములవల్ల అనిమయమై మహాత్ముడు కాంగ్రెసుశాయపలతో ఆలోచనలు జరుప వీలులేకపోయినదనియు తెలియుచున్నది రాజప్రతినిధి సూచనలవిషయమై తన అభిప్రాయము లేవినముగ నున్నను కాంగ్రెసు కార్యసంఘసభ్యులతో ఆలోచింపకయే భాయమగు ప్రశ్నోత్తర మిచ్చుటకు వీలులేదని నిటి దినము జరిగిన సంభాషణలలో మహాత్ముడు రాజప్రతినిధికి స్పష్టపరచినట్లు తెలియుచున్నది రాజప్రతినిధి గావించిన సూచనలలో క్రొత్తవిషయము లేమి లేకున్న కాంగ్రెసు కార్యసంఘ సమావేశము నిర్ణయింపబడిన తేదీకి ముందుగ సమావేశ పరుపబడెనదని తెలియుచున్నది. రాజప్రతినిధితో జరిపిన సంభాషణల గురించి వివరములను రావోవు కాంగ్రెసుసంఘ సమావేశమున మహాత్ముడు సభ్యులకు విశదపరచెదరు. రాజప్రతినిధి భవనమునుండి తిరిగి వచ్చినపిమ్మట పత్రికా ప్రతినిధులు మహాత్ముని సంప్రదించి ప్రశ్నించిరిగాని, మహాత్ముడు వారికెట్టి సమాధానము చెప్పలేదు.

సిమ్లాప్రజల స్వాగతము

సిమ్లా, జూన్ 29:—

సిమ్లాలో గాంధిమహాత్ముడు బసచేయుచున్న రాజకుమారి గారి 'మెడరనిల్లి' భవనము ఒకచిన్న సందులోనున్నది. మామూలుదినములలో ఈప్రాంత్యమున జనసమ్మర్దమే యుండదు. మహాత్ముని దర్శనమునకై చేరిన సిమ్లా ప్రజలతోను, చుట్టుప్రక్కలనున్న గ్రామములనుండి వచ్చినవారితోను వీధి ప్రవేశము స్తంభించియుండెను. తరువాత సన్నపు జన్నుమార్గమున కొత్తవీరలను భరించి, పిల్లలను చంకబెట్టుకొని పెద్దమంది కొండజాతిస్త్రీలు మహాత్ముని దర్శనమునకై సిమ్లావచ్చియుండిరి. మధ్యాహ్నము రెండుగంటల వేళకు ఆకాశము మేఘములతో నిండిపోయెను. కొన్ని నిముషముల కాలము వర్షముకూడ పడెను. కాని మహాత్ముని దర్శించుటకై వేచియున్నవారి ఉత్సాహము కొరతపడలేదు. వర్షము వెలిసెను. మేఘములు చెదరి సూర్యుడు ప్రకాశించెను. అప్పుడే తన కార్యదర్శి మహాత్ముడు రాజప్రతినిధి భవనమున ప్రయాణమైరి. మహాత్ముని దర్శనము కాగానే అచ్చట సమిగూడియున్నవారందరు భక్తిప్రేమలను ప్రకటించుచు హర్షధ్వనులు గావించిరి.

మహాత్ముడు సిమ్లావదలిపోవుట

సిమ్లా, జూన్ 29:—

మహాత్ముడువైస్రాయితో సంభాషణముగించి మేనగువిల్లిచేరుపరికి సాయంకాలము 6-30గంటలయ్యెను. గాంధిగారు మిత్రులతో కొన్ని నిముషములు సంభాషించి, ఆహారము తీసికొని 7-45 గం. సిమ్లానుండి ఢిల్లికి ప్రయాణమైరి.

ఢిల్లి చేరుట

ఢిల్లీ, జూన్ 30:—

నేటిదినము ఉదయము 6-10 గం మహాత్ముడు సిబ్బందితో ఢిల్లీ చేరిరి. బిర్లాగారు డాక్టరు సైకతు జ్లా అన్సారిగారు స్టేషనుకు వచ్చియుండిరి. మహాత్ముడు డాక్టరు అన్సారిగారి భవనమునకువెళ్లిరి. నేటిదినము సాయంకాలము వార్ధాకు ప్రయాణమయ్యెదరు.

న్యూఢిల్లీ, జూన్ 30:—

స్టేషనునుంచి గాంధిమహాత్ముడు హంజన్ కాలనీవైపు కారులో పోయిరి. దారిలో వారు దిగి రెండుమైళ్లు నడిచిరి. తరువాత డాక్టరు సైకతాలీ అన్సారీగారి యింటికి చేరిరి.

ఢిల్లీ చరకాక్లబ్బు సభ్యులు యీ సాయంత్రం మహాత్మునకు నవస్వాగత మొసంగెదరు.

(అ. ప్రె.)

న్యూఢిల్లీ, జూన్ 30:—

కాంగ్రెసు వర్కింగు కమిటీ అత్యవసర సమావేశము ఢిల్లీలో జులై 3వ తేదీ బుధవారము జరుగునట్లు వర్కింగు కమిటీ సభ్యులకు ఆసఫాలీగారు అపోలీయేటెడు ప్రెస్సుకు తెలుపుచున్నారు. ఆసఫాలీగారుమహాత్మునిదర్శించి యీ ఉదయము మాట్లాడిరి.

గాంధిమహాత్ముడు యీ సాయంత్రం హరిజను కాలనీలో ప్రార్థన సభకు హాజరయ్యెదరు.

(అ. ప్రె.)

మహాత్మునకు దేశముఖుగారి తంతివార్త

బొంబాయి, జూన్ 28:—

దేశ సంరక్షణకార్యముల విషయమై భారతీయులకు ఉత్సాహముకలుగునట్లు ఆరుమాసపు సమయము రద్దుచేయ రాజప్రతినిధిని కోరవలయునని భారత శాసనసభ్యులు డాక్టరు జి. వి. దేశముఖుగారు సిమ్లాలోనున్న మహాత్మునకు తంతివార్తపంపిరి.

అ. భా. కాం. సంఘసభ

పూనాలో సమావేశం

సైనిటాలు, జూన్ 29:—

అ. భా. కాంగ్రెసు సంఘసమావేశము పూనాలో జులై ఆఖరివారములో జరుగునటులు దలియుచున్నది. పరిస్థితులు తేలినవి ఒకవారమైన తరువాత ప్రకటించెదరు.

పూనాలో అ. భా. కాంగ్రెసు సంఘసభలు జరుగవలెనని మహారాష్ట్రీయ కాంగ్రెసుకమిటీ ఆహ్వానింపగా అంగీకరించి కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం అజదు అంగీకరించిరి

(అ. ప్రె)

రాజప్రతినిధి లిన్‌లిత్‌గో ★ భారతనాయకుడు గాంధిమహాత్ముడు

యుద్ధము ప్రారంభమైన పిమ్మట వీరిరువురు సంప్రదించుటకు ఇది ఆరవ పర్యాయము. నిన్నటి దినము జరిగిన సంభాషణల ఫలితమంత తృప్తికరముగ లేదని నేడు సిమ్లానుండి వచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది.

కాంగ్రెసువర్కింగుకమిటీ

అత్యవసర సమావేశము

ఢిల్లీలో జూలై 3వ తేది జరుగును

సభ్యులకు ఆహ్వానము

సైనిటాలు, జూన్ 29:—

ఈ ఉదయము కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం అజదు గాంధిమహాత్మునితో టెలిఫోనులో మాట్లాడిరి. దానిమీద జూలై 3-వ తేదీ ఢిల్లీలో కాంగ్రెసు వర్కింగు కమిటీ అత్యవసర సమావేశము జరుగునటుల మౌలానా అజదు నిర్ణయించెను.

మౌలానా అజదు యీ ప్రకటన జేయుచు దీనినే సభ్యులందరును నోటీసుగా భావింపవలెనని కోరిరి క్రిందటిసారి సభ్యులు గానివారు గూడా ఆహ్వానింపబడిరి. ఈసారిగూడ వారిని రావలెనని కోరుచున్నారు. ఈ ఆహ్వానము లందరును ఢిల్లి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమునకు తమ రాకను గురించి తెలియజేయవలెను క్రిందటిసారి వర్కింగు కమిటీ సమావేశమునకు అచ్యుత పట్వర్ధను, ఆచార్య నరేంద్రదేవు, పండిట్ సతి, డాక్టరు పట్టాభిసీతారామయ్య గారలను ఆహ్వానించిరి. (అ. ప్రె.)

* * *

మహాత్ముడు ఢిల్లీలోనే యుండెదరు

గాంధిమహాత్ముడు వార్ధాకు వెళ్లవలసి యుండగా హఠాత్తుగా కార్యక్రమమును మార్చుకొనిరి. వర్కింగు కమిటీ సమావేశ మయ్యేవరకును యిక్కడనే ఉందురు. (అ. ప్రె.)

* * *

పరిస్థితులు నిన్నటివలెనే వున్నవి

మహాత్ముని సమాధానము

న్యూఢిల్లీ, జూన్ 30:—

యునైటెడుప్రెసు విలేఖరి అడుగగా "స్థితిగతులు నిన్న ఎట్లావున్నవో నేడుకూడా అదే విధంగా వున్నవి" అని గాంధిమహాత్ముడు చెప్పెను.

"మరొకతూరి మీరు రాజప్రతినిధిని చూస్తారా" అని విలేఖరి అడుగగా, "ఆవిషయం రాజప్రతినిధిగారిమీద ఆధారపడివుంటుంది. నన్నెప్పుడు ఆహ్వానించినా సంతోషంతో వెళ్లి చూస్తాను" అనిరి.

ముస్లిం సమితిలో అంతఃకలహములు

ఖాన్సార్లపట్ల జిన్నాగారి సానుభూతి ప్రకటన

యుద్ధసంఘములు - జిన్నా, సికందరుల భిన్నదృక్పథములు

(మా ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, జూన్ 28:—

సిమ్లానుండి మా ప్రత్యేకవిలేఖరి ఈక్రింది తంతివార్త పంపుచున్నాడు:—

సిమ్లా రాజకీయ వర్గములలో కొత్తవిషయములు లేవు గాని ఇచ్చట మహమ్మదీయ ప్రముఖులతో నేను జరిపిన సంభాషణల వలన ముస్లింలీగులలో అంతఃకలహములు వ్యాపించుచున్నట్లు స్పష్టమగుచున్నది. జాతీయప్రభుత్వ మేర్పడుటకును, దేశసంరక్షణ విషయమై అన్ని పక్షములు కలసి పనిచేయుటకు అనుకూలమగు పరిస్థితులను కలుగజేయుటకై పాకిస్థాన్ స్కీము విషయమై పట్టుదల ప్రకటింపనని జిన్నాగారొక ప్రకటన గావించిరి. ముస్లింలీగు సభ్యుల అభిప్రాయములను తెలిసికొనుటకై వారీ ప్రకటన గావించిరని ఊహింపబడుచున్నది.

యుద్ధ సంఘములు

ముస్లింలీగు సభ్యులు యుద్ధ సంఘములందు చేరి పనిచేయు విషయమై నాయకుడు అనుచరులు భిన్నము గు దృక్పథములను ప్రకటించుచున్నారు ముస్లింలీగుసభ్యులు యుద్ధ సంఘములలో సభ్యత్వమును అంగీకరింపకూడదని నాయకుడగు జిన్నాగారు ప్రకటించుచున్నారు. కాని పంజాబు ప్రధాని సర్ సికందరు భాగారు ఈ నియమమును పాటించుటలేదు. పంజాబులో ముస్లింలీగుసభ్యులు పెక్కుమంది యుద్ధ సంఘములందు చేరి పనిచేయుచున్నారు. దీనివల్ల క్రమశిక్షణకు భంగము కలుగుటయే గాక కార్యవిభాగమున భిన్నాభిప్రాయములు వ్యాపించుచున్నవని స్పష్టమగుచున్నది.

ఖాన్సార్లు

ఖాన్సార్ల ఉద్యమము దేశశాంతికి భంగకరమైనదని పంజాబు ప్రభుత్వమువారు ప్రకటించి ఆ ఉద్యమమును అణచుటకై వారు గట్టి చర్య తీసికొనుచున్నారు. ఈ సమయమున ఖాన్సార్ల పట్ల తనకు పూర్తి సానుభూతి యున్నట్లు జిన్నాగారు ప్రకటించుట పెక్కుమందికి ఆశ్చర్యము కలుగజేసినది. సర్ సికందరు భానుగారితో సంప్రదింపకయే జిన్నాగారి ప్రకటన గావించిరని స్పష్టముచున్నది ఈ విషయమై ముస్లీములలో వ్యాపించుచున్న అంతఃకలహములు నుతిచి సిమ్లా ప్రముఖులు చర్చలు సలుపుచున్నారు

(తంతివార్త)

పాశ్చాత్యదేశములకు జపాను హెచ్చరిక

తూర్పు ఆసియాప్రాంతములలో జోక్యము గలిగించుకొనరాదు

జపాను విదేశాంగమంత్రి ప్రకటన - వాషింగ్టనులో సమాలోచనలు

హాంకాంగు - ఇండోచైనాలలో యూరపియనులు ఖాళీచేయుచుండుట

"దూరప్రాచ్య ప్రాంతపు వ్యవహారాలలో మీరేమీ జోక్యం కలిగించుకొనరాదు. వానిని వదలివేయండి." అనేవద్ధతిలో పాశ్చాత్యదేశాల నన్నిటినీ హెచ్చరిస్తూ, జపాను విదేశాంగమంత్రియగు అరీటాగారు నేడు ఒక ఉపన్యాసము చేస్తూ ప్రకటించారు.

అమెరికాఖండ ప్రాంతాలకు సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు ప్రకటించుచున్న "మన్రో సిద్ధాంతం" ఎట్టిదో- దూరప్రాచ్య ప్రాంతాలకు అరీటాగారు నేడు ప్రకటించిన ప్రకటనగూడా ఆ ధోరణిలోనే వున్నది.

అరిటాగారి ఉపన్యాసం

టోకియో, జూన్ 29:—

జపాను విదేశాంగమంత్రియగు అరిటాగారు నేడొక రేడియో ఉపన్యాసం కావించుచూ, సంయుక్తరాష్ట్ర ప్రభుత్వములు అమెరికాఖండములో అనుసరించుచున్న మన్రో సిద్ధాంతము వంటి విధానమునే, జపాను దూర ప్రాచ్య ప్రాంతములలోన, దక్షిణసముద్రప్రాంతములలోను అనుసరించుచున్నదని నుడివిరి. ఈ తూర్పు ఆసియాఖండ ప్రాంతాలలో, నూతన మగు రాజకీయ ప్రతిపత్తిని స్థాపించుటకు జపాను కృషిసల్పుచున్నది. చాంగ్ కై షేక్ ప్రభుత్వమునకు సహాయ మొనర్చుటకుగాను జరుగుచున్న చర్యలను పూర్తిగ విరమింపమొనర్చుటకు జపాను కృతనిశ్చయమైయున్నది. తూర్పు ఆసియాఖండ ప్రాంతములందును, దక్షిణ సముద్రప్రాంతములందును గల దేశములు- నైసర్గికముగను, చారిత్రకముగను, సాంఘికముగను ఆర్థికముగను గూడ అత్యంత సన్నిహితములగు సంబంధములు గలవి. అంగుచే ఈ ప్రాంతములనన్నిటిని ఒకే వర్గమునకు దెచ్చి సమ్మేళన మొనర్చవలెనని సహజమైనది.

ప్రస్తుత మహాసంగ్రామము ప్రారంభమైనపుడు జానియందు, తా నేవిధమగు జోక్యము నుంచుకొనరాదని జపాను ప్రభుత్వము వెంటనే ప్రకటించెను. అనేవిధముగ, పాశ్చాత్యదేశములు గూడ తూర్పు ఆసియా ప్రాంతములో వ్యవహారములలో జోక్యము గలుగజేసుకొని అవాంఛనీయమగు పరిస్థితిని కలుగజేయుటకు ప్రయత్నింపకుండునందెదరని భావించుచున్నాము. ఈ ప్రాంతములయొక్క భవిష్యత్తు, జపానుజాతివారికి అతి ముఖ్యమైన దనువిషయమును, అనివార్యములందు యితరులు జోక్యము గల్గించుకొనుటను జపానువారుమాత్రమును సహింపరనియు ప్రకటించుచున్నారు.

బ్రిటిషు అధికారుల అభిప్రాయము

లండను, జూన్ 29:—

అరిటాగారి ఉపన్యాసమును గురించి, లండనులో ప్రభుత్వాధికారులను ప్రశ్నింపగా, జపాను ప్రభుత్వము, బ్రిటిషు ప్రభుత్వము ప్రస్తుత మింకను చాల సమస్యల గురించి చర్చించుకొనుచున్నారనియు, యీ చర్యలు సంప్రదింపులు టోకియోయందలి బ్రిటిషు రాయబారియగు సర్ రాబర్టు క్రెయిగుగారి ద్వారా జరుగుచున్నవనియు మాత్రము దెలుపుచున్నారు.

రూజువెల్టు సంప్రదింపులు

విదేశాంగ వ్యవహారములను గురించి చర్చించుటకుగాను, రూజువెల్టు అధ్యక్షుడు రాబోవు అధ్యక్షపదవి యెన్నికలలో రిపబ్లికను పక్షపు అభ్యర్థియగు విండెలు విల్కీగారిని ఆహ్వానించిరి. విల్కీగారందుకు అంగీకరించిరి.

బ్రిటిషు రాయబారి కార్టలుహల్లును సూచన

వాషింగటన్, జూన్ 29:—

సంయుక్తరాష్ట్రములందలి బ్రిటిషు రాయబారియగు లార్డియను లోథియను ప్రభువును, వాషింగ్టనునందలి ఆస్ట్రేలియా ప్రభుత్వ ప్రతినిధియగు రిచార్డ్ స్ట్రీట్‌గారును, నేడు సంయుక్తరాష్ట్ర విదేశాంగ కార్యదర్శియగు కార్టలు హల్లుగారిని దర్శించి దూరప్రాచ్యరాష్ట్రసందలి సంఘటనలను గురించి సంభాషించిరి

చైనాతీరము అంతను దిగ్బంధము

జపాను సైనిక నౌకాదళములు, రాబోవు బుధవారము నుండియు, చైనా సముద్రతీరము నంతటను గూడ దిగ్బంధమును అమలు జరుపుటకు నిశ్చయించిరి. నాటినుండియు విదేశీయనౌకా వెల్వియును గూడ చైనా తీరము సందలి రేవుల ప్రవేశింపరాదు.

హాంకాంగును ఖాళీచేయు నిశ్చయము

హాంకాంగు, జూన్ 29:—

హాంకాంగు నందలి ప్రభుత్వాధికారులు, హాంకాంగు కాలనీయందు గల యూరపియను పిల్లలను ఆంగ్లస్త్రీలను అందరిని గూడ నిర్బంధముగ దేశమునుండి పంపివేసి ఖాళీచేయించుటకు నిశ్చయించుకొనిరని ప్రకటన గావించిరి. ఈ విధముగ ఖాళీచేయుట జూలై 5 తేదీకి పూర్తి గావలెను. పిడ్డలులేని నర్సులు తప్ప, మిగిలిన యూరపియను స్త్రీలను గాని, పిల్లలను గాని అచట నుండనీయరు.

ఈ విధముగ ఖాళీచేసి వెడలుటకు మొదట మనిలాద్వీపమునకు(అమెరికా సంయుక్త రాష్ట్రములవారికి) పంపబడుదురు. తరువాత అచట నుండి ఇతర ప్రాంతములకు పంపబడుదురు.

ఇంతవరకు 4600 మంది మనుష్యులు హాంకాంగు నుండి ఖాళీచేసి ఇతర ప్రాంతములకు పంపబడిరి.

క్రొత్త యూరపువారు క్రింద పంపివేయబడు మొదటి జట్టులో 600 మంది యూరుదు పోర్టువారును బయలుదేరి మనిలాకు వెళ్లెదరు.

ఆస్ట్రేలియా ఆహ్వానము

హాంకాంగును ఖాళీచేసివచ్చు ప్రజలకు తమ దేశమున ఆశ్రయమిచ్చెదమని ఆస్ట్రేలియా ప్రభుత్వమువారు తెలియజేసిని తెలియుచున్నది.

ఈరోజుగా, హాంకాంగులోని స్త్రీలను, పిల్లలను, ఇతరులను ఖాళీచేయుట కొక కార్యక్రమము పటిక నిర్ణయింపబడుచున్నది. ఇది స్వామిమంత్రి స్వరూపుగనే అమలు జరుపబడును.

అరిటా

జపాను విదేశాంగ మంత్రి

(జపాను పిజీ చూడుము)

ఉద్యోగుల జీతములనుండి యుద్ధనిధికి విరాళములు

మాసవారి చందాలుగా ఇవ్వదలిచుట

షిల్లాంగు, జూను 29:—

అస్సాం రాష్ట్రములోని గవర్నమెంటు ఉద్యోగస్థులు తమ మాసవారీ జీతములనుండి కొంత మొత్తమును వారిమంతట వారే యుద్ధ నిధికి చందాలుగా యిచ్చుటకు ఏర్పాట్లు చేయబడెను. జూలైనెల 1 వ తేదినుండి యీ రీతిగా యివ్వబడుచుండుటకు కొన్ని అచ్చుపొరములను ఉద్యోగస్థులు పూర్తిచేసి యివ్వవలెను అని మంత్రివర్గాధికారులు నేడు నిర్ణయించిరి.

గవర్నమెంటువారే ఆ మొత్తమును వారి జీతాలనుండి మినహాయించు విషయమై ఆలోచింపబడుచున్నది. (యు. ప్రె.)

బెంగాలు విమానదాడి రక్షణదళము

కలకత్తా, జూన్ 29:—

బెంగాలు గవర్నరుగారు సిమ్లానుండి నేడు కలకత్తాకు వచ్చిరి. హజారా స్టేషనులో దిగగానే హజారా మైదానమునకు వెళ్లిరి. అచట స్వేచ్ఛలు పోలీసు దళములను విమానదాడి రక్షక దళములను కవాతు చేయగా గవర్నరుగారు చూచిరి. వారు ఉక్కు శిరస్త్రాణములను విషవాయువుల కవచములను ధరించి యుండిరి.

ఈ దళముల ప్రశస్తమైన శిక్షణమును గవర్నరుగారు కొనియాడిరి. (అ. ప్రె)

జబల్పూరు యుద్ధకమిటీ

జబల్పూరు, జూను 23:—

15 మంది అధికారపక్షీయులతో నేడు జబల్పూరులో ఒకజిల్లాయుద్ధకమిటీ ఏర్పాటు చేయబడినది. (అ. ప్రె)

భోపాలు సంస్థాన యుద్ధనిధి విరాళము

భోపాలు, జూను 29:—

భోపాలు నవాబుగారి సోదరుడు మారులప నవాబుజదాసు ఫకరుల్ ముల్కుగారును యామీనుల్ ముల్కుగారును, యుద్ధనిధికి రూ 10,000 దానమిచ్చిరి. ఇదిగాక ప్రతిమాసము రూ 500 లను యిచ్చెదమని వాగ్దానము చేసిరి. వీరిద్దరును యుద్ధములో అవసరమైతే సేవచేయుటకు సిద్ధముగానున్నామని చెప్పిరి. తమ స్వంత భుక్తములోనున్న జాగీరులోని యావస్తు వస్తుసంపదను యుద్ధావసరములకై వినియోగించుకొనవచ్చునని చెప్పిరి.

నవాబుజదాసుగార్లు అలిఘరు విశ్వవిద్యాలయములో పారిశ్రామిక శాస్త్రీయ విద్యను పొందుచుటకు యిటీవల రూ 1,44,500 యిచ్చియుండిరి. (అ. ప్రె)

పూనాలో యుద్ధకమిటీ

పూనా, జూన్ 29:—

పూనాలోని పురప్రముఖులు నేడు జిల్లా కలెక్టరు అధ్యక్షతను సమావేశమైరి. జిల్లాయుద్ధ కమిటీ యొకటి ఏర్పాటు చేయబడెను. కొన్ని సబు కమిటీలు కూడా ఏర్పాటు చేయబడెను. జిల్లా యుద్ధకమిటీకి కలెక్టరు చైయిర్మెనుగా ఎన్నుకోబడెను.

యుద్ధకమిటీ మెంబర్లను బొంబాయి గవర్నరు కలిసికొని కలెక్టరు ఆఫీసులో మాట్లాడెను. ఈ యుద్ధకమిటీ తిరిగి రాబోవు శనివారము ఉదయము 10 గంటలకు సమావేశమగును (అ ప్రె.)

రిసాల్దారు త్యాగము

సిమ్లా, జూన్ 29:—

రిసాల్దారు మేజరు హరిసింగు అను నతడు గాంగోలీ నివాసుడు ప్రిన్సు ఆఫ్ వేల్సు యీదేశానికి వచ్చియుండినప్పుడు కొన్ని పోటీ పందెములు జరిగెను. సుడారములకు గసిక కొయ్యలను వేగంగా పాతుటలో యితడు బంగారు గిన్నెను బహుమతి పొందియుండెను. ఆ బంగారు గిన్నెను అతడు నేడు యుద్ధనిధికి దానముగా వైస్రాయికి సమర్పించెను. ఆ బంగారు గిన్నెను వేలము వేయగా రూ 1,638 లు ధర వచ్చెను. ఆ మొత్తము యుద్ధనిధికి జమకట్టబడెను. రిసాల్దారు మాయారాంగారి కుమారుడే యితడు- రిసాల్దారు మాయారాంగారు యుద్ధ నిధికి ఇటీవల రూ 500 యిచ్చి యుండిరి (అ. ప్రె.)

సంయుక్త పరగణాల యుద్ధనిధి మొత్తము రూ 1,43,913

లక్నో, జూను 28:—

సంయుక్త పరగణాల యుద్ధనిధి రూ. 1,43,913 ల వరకు ప్రస్తుతము మొత్తము తేలినది. బలరాంపూరు ప్రభువగు మహారాజా పాటేశ్వరిసింగుగారు రూ 25,000 విరాళ మొసంగిరి. (అ. ప్రె.)

యుద్ధనిధికి కొచ్చిన్ సంస్థాన లక్షవిరాళము

కొచ్చిన్, జూన్ 28:—

కొచ్చిన్ దివాన్ సర్ ఆర్. కె షణ్ముఖం చెట్టిగారి అధ్యక్షతను కొచ్చిన్ ప్రజలు నేడు సమావేశమై దివాను అధ్యక్షులుగను, కె అచ్యుత మీనన్, టి. పి పేలీస్ గార్లు కార్యదర్శులుగను ఒక యుద్ధసంఘము ఏర్పరచిరి. సభలో వెంటనే 25 వేలు ప్రోగుచేరి. 5 వేలు మహారాజాగారిచ్చిరి. కొచ్చిన్ ప్రభుత్వము ఈ సం॥ బడ్జటులో 1 లక్ష రూపాయలు వచ్చే సం॥ము 1 లక్ష విరాళము ఏర్పరచిరి. అవసరమైన ఎంత అయినా ఇవ్వగలమనియు, అదనపు పన్నులు గూడా విధింపబడునని యు చెప్పిరి. మహారాజా గారు సర్వశక్తులా బ్రిటనుకు సహాయం చెయ్యాలన్నారు.

గొండోల్ మహారాజాగారి లక్షవిరాళం

సిమ్లా, జూను 28:—

గొండోల్ మహారాజా గారు ఆస్తులసుబాలుర అవసరములకు గాను రూ 1 లక్ష విరాళమిచ్చిరి. వైస్రాయి కృతజ్ఞతతో స్వీకరించెను. ఈ రాజాగారే ఇదివరకు 1 లక్ష 10 వేలు ఇచ్చియుండెను.

ఇండోర్ విద్యాశాఖ విరాళము

ఇండోరు, జూన్ 28:—

ఇండోరు సంస్థాన విద్యాశాఖవారు రెండు నాటకములు ప్రదర్శించి ఇండియన్ రెడ్ క్రాస్ ఫండుకు 900 రూపాయలు ఇచ్చిరి.

సరిహద్దురాష్ట్ర గవర్నరు సంచారము

సిమ్లా, జూన్ 28:—

సరిహద్దురాష్ట్ర గవర్నరు యుద్ధసంఘ నిర్మాణముల సందర్భమున కోహాట్ బన్నూ డేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలలో సంచారము గించి నేడు పెషావరు చేరిరి. రేపు ఇందులకే మర్దన్‌పోవుచున్నారు.

ప్రభుత్వోద్యోగులు పౌరరక్షణసంఘంలో చేరవచ్చు

బొంబాయి, జూను 28:—

బొంబాయి నగరములోని రాష్ట్రప్రభుత్వోద్యోగులు, ఉద్యోగపుపనులకు అడ్డం రాకపోతే రక్షణసంఘములలో చేరవచ్చునని, బొంబాయి పోర్టుట్రస్టు రయిల్వేశాఖలలో ఉద్యోగులనిందులకు ప్రోత్సహించుచును, ప్రభుత్వ ఉత్తర్వు లిచ్చుచూ కేంద్రప్రభుత్వము అనుమతినడిగిరి. (అ. ప్రె)

బొంబాయి రేడియోస్టేషనుకు డైరెక్టరు

లక్నో, జూను 28:—

ఎస్. ఏ. ఎస్. లక్ష్మణన్ గారు బొంబాయి రేడియోస్టేషను డైరెక్టరుగ నియమింపబడిరి. రేపు సాయంత్రం బయలుదేరి వారు బొంబాయికి పోయెదరు.

వైమానిక శిక్షణకు దరఖాస్తులు

రోజు 1 కి రెండువేల దరఖాస్తులు వచ్చుచున్నవి

కాలేజీలద్వారా వచ్చేడిదరఖాస్తులు మున్ముందుగా పరిశీలింపబడును

సిమ్లా, జూన్ 29:—

భారతవైమానికదళములో చేరుటకు కోరెడివారి దరఖాస్తులు రోజుకు వేయిమొదలు రెండువేలవరకు ఇండియా గవర్నమెంటుకు వచ్చుచున్నవి. ఇన్ని దరఖాస్తులను పరిష్కరించవలసిన స్థితిలో అంగీకారయోగ్యులైన దరఖాస్తుదారులకు కూడా జవాబులను వ్రాయుట కష్టసాధ్యముగా నున్నది.

కమీషనుడు ఉద్యోగములకు అర్హులైనవారి యోగ్యతలను (వారి దరఖాస్తులలో ఉదాహరింపబడిన వానిని) గమనించి అట్టివారికి దరఖాస్తు ఫారమొకటి పంపబడును. అట్టి ఉద్యోగములకు కావలసిన అర్హతాసామర్థ్యములెట్టివో నిర్ణయింపబడును.

జాన్ కమీషనుకు ఉద్యోగములకు కావలసిన వారికి ఉండవలసిన యోగ్యతలనుబట్టి అట్టి వారెవరో నిర్ణయించి అట్టివారికి దరఖాస్తు ఫారములు పంపబడును. విమాన సారథులుగా మాత్రముగాక తదితర డ్యూటీలకు దరఖాస్తుఫారములు పంపబడును.

దరఖాస్తుదారులు తమ దరఖాస్తులలో తమ సామర్థ్యార్హతలను ఉదాహరింపరో లేదా తగినంత సామర్థ్యార్హతలను కలిగియుండరో అట్టివారి దరఖాస్తులు అంగీకరింపబడవు.

పైలట్లుగాను, (వైమానికులుగాను) విమానాశ్రయంలో పనిచేయు ఉద్యోగులుగాను పనిచేయవలసినవారి ఉద్యోగ మరతు నిబంధనలు ప్రకటింపబడినవి. అని ప్రచారార్థము ఇండియాలోని కాలేజీలకు పారిశ్రామిక విద్యా కళాశాలలకు పంపబడినవి.

ప్రభుత్వమువారిచే పరిగణింపబడిన కాలేజీలు లేక విద్యాసంస్థలద్వారా పంపబడిన దరఖాస్తులే మున్ముందుగా యోచింపబడును. (అ. ప్రె)

ఈ యుద్ధములో విజయులు, విజితులు ఉండరు

శ్రీ మెహర్ బాబా ప్రకటన

బొంబాయి, జూను 29:—

శ్రీ మెహర్ బాబాగారు తమ 15-వ ఏట మౌనవ్రతమును ప్రారంభించబోతున్నారు. ఈ యుద్ధసంఘర్షము అడుగగా 1938 లో తాము చెప్పినట్లే పరిపూర్ణవిజయము పొందువారుగాని, విజితులుగాని వుండరని చెప్పారు. అందువలన భవిష్యత్తు మనూర్ధ్వ ఎవ్వరూ అంతగా ఆందోళన పడగూడదన్నారు. తమకు జాతీయ విజాతీయం వ పువాడు, చంపబడెడువాడు విజయము, అపజయము సమానమనియు ముందు శాంతి, ప్రేమ స్థాపించటానికే ఇట్టి నాశనము వచ్చినదనీ చెప్పాను. వారానికి ఒకరోజు పాలుగాని నీళ్లుగాని లేక ఒకపూట భోజనంతోగాని ఈ ఏడాది గడపుతారు. (అ. ప్రె.)

నాగపూరు సినిమావద్ద ప్రేలుడు

పోలీసులు ఒక మనుష్యుని అరెస్టు చేయుట

నాగపూరు, జూను 29 —

నాగపూరులో స్థానిక సినిమాకద్ద జూను 21 తేదీ రాత్రి ప్రేలుడు సంభవించి ఒక మనుష్యుడు చనిపోవుటయు 8 కి గాయములు తగులుటయు జరిగిన ప్రమాదము సందర్భమున పోలీసువారు ఒక మనుష్యుని అరెస్టుచేసియున్నారు. ప్రమాదము జరిగిన స్థలములో దొరకిన ప్రేలుడు వస్తువులవలెనే కొన్ని పదార్థములు అరెస్టుచేయబడ్డ యీ వ్యక్తివద్ద దొరకెను. (అ. ప్రె)

చక్కెర వాణిజ్యమండలి నిర్ణయం

ప్రతిపదిక వెలలు తగ్గింపబడవు

కలకత్తా, జూను 29:—

నేడు కలకత్తాలో బిర్లాగారి అధ్యక్షతను భారతీయ చక్కెరపరిశ్రమ ఆసాముల మండలి సభ జరిగెను. ఈ వాణిజ్యమండలి యధావిధిగానే అమలువందుండి వ్యవహరించవలెనని తీర్మానింపబడెను. పరకు అమ్మకము విషయములో రెట్టింపు పట్టుదలతో పనిచేసెదమని సభవారు నిర్ణయించిరి. వీరోరు ప్రభుత్వమున్ను, సంయుక్త పరగణాల ప్రభుత్వమున్ను ఈ వాణిజ్యమండలిని సర్వాధికార మండలిగా పరిగణించనందుకు సభవారు సంతాపమును తెలియజేసిరి.

చక్కెరయొక్క ప్రాతిపదికములైన కిమ్మతులు ఎంతమాత్రము తగ్గింపబడవు అని సభలో తీర్మానింపబడెను. ఈ తీర్మాన నిర్ణయమువల్ల యీ చక్కెర పరిశ్రమ యీ సంధిగ్ధావస్థలో బాగుపడుటకు అవకాశము లేర్పడగలవు (అ. ప్రె.)

పరాసుమంత్రివర్గ సమావేశము

రాయబారుల అభినందించుట

రాజధాని మార్పు

బోర్డో, జూన్ 29:—

ప్రెసిడెంటు లిబరన్ గారి అధ్యక్షతను పరాసు మంత్రివర్గము నిన్నటిదినమున సమావేశమై మూడు గంటలసేపు చర్చించిరి. ఆదమయమున, జర్మనులతోను, ఇటాలియనులతోను- సంధివిరమణ సంభాషణలవివరములను హంట్జిగరు గారు వివరించిరి. మంత్రివర్గమువారు వివరములు నన్నిటిని పావకాశముగ వినిరి.

లిబరన్ గారు, వివరములన్నిటిని వినినపిమ్మట, రాయబారముల జరుపు కార్యభారమును వహించిన పరాసు ప్రతినిధివర్గము భావోద్రేకపూరితమగు దస్తుత్తికతో కృతజ్ఞతను దెలిపి, విషాదకరమగు నీసమయమున పరాసుదేశమునకు వారొనర్చిన సేవను అభినందించిరి.

పిమ్మట రహదారుల పునర్నిర్మాణమునకును, శరణార్థుల సమస్యను పరిష్కరించుటకును, పరిశ్రమల పునర్నిర్మాణమునకును ఒక ప్రత్యేక ప్రభుత్వశాఖ యేర్పడబడెను.

రాజధాని మార్పు

జర్మను సైన్యములచే పరివేష్టితమై యున్న ఈ నగరమున నుండుట కిష్టము లేక, పరాసు ప్రభుత్వము వారీ పట్టణమునుండి మరియొక స్థానమునకు తమకార్యాలయముల మార్చుకొనుచున్నారని "జర్నలు - డి - పారిస్" పత్రిక ప్రకటించినది.

క్రొత్త యేర్పాటులలో బహుశా, ప్రభుత్వ కార్యాలయములు ఒకే పట్టణమున నుండునని యు, శాసనసభ మాత్రము రెండు మూడు పట్టణములలో వేర్వేరుగ నుంచబడునని యు తెలియుచున్నది

మనులోని ప్రాంతమును ప్రవేశించి సైన్యముల పరీక్షించుట

రోము, జూన్ 29:—

మనులోనిగారు నేడు ఇటలీ సరిహద్దులవాటి ప్రాంతమందు ఇటాలియనులచే నాక్రమింపబడియున్న ప్రాంతమునకుజని అచటనున్న ఇటాలియను ఆల్పెయిను సరిహద్దు పటాలముల పరీక్షించెను.

మనులోని ఈవిధముగ ప్రాంతములోనికి వచ్చుట కిది రెండవసారి.

లండనులో క్రొత్త పరాసుదళ నిర్మాణము

లండను, జూన్ 29:—

జనరలు గాలీగారి ప్రతినిధి రూటరు విలేకరితో నీదినమున మాటలాడుచు లండనులో ఒక పరాసు సైనిక వలంటీయరు దళమును ఏర్పరుచుటకు ప్రయత్నించుచుంటిమని దెలిపెను. సుశిక్షితులగు చాలామంది పరాసు వైమానికులును, సైనికులును, విమానములును గూడ ఇదివరకే ఇచట చేరియున్నారు. బహుశా ఈ క్రొత్తదళమునకు రాబోవువారము నుండియు రిక్రూటింపు ప్రారంభమగును. ఈలోగా డిగాలీ సేనాని-సైనికసేవకు సంబంధించిన మరతుల విషయమై బ్రిటిషు ప్రభుత్వాధికారులతో నొక యేర్పాటునకు వచ్చెదరు.

సిరియాలోని సైనికాధికారి వైఖరిలో మార్పు

పెటెయిన్ ప్రభుత్వమువారి యుత్తరువుల శిరసావహింపనియు, యుద్ధము నింకను సాగించుటకే కృతనిశ్చయుడనై యుంటిననియు యిటీవల ప్రకటించిన, సిరియా యందలి పరాసు ప్రధాన సేనాని యగు మిటిల్‌హోసరు సేనాని దరిమిలాను తన వైఖరిని మార్చుకొని యుద్ధమును నిరమించితిమని ప్రకటించెను.

పరాసు ప్రభుత్వ ప్రధాన సేనాని యగు వేగాండుగారు 8 రోజుల క్రితము విమానములో సిరియాకువెళ్లి అచట అధికారులతో మాటలాడెననియు, మిటిల్‌హోసరు సేనాని వైఖరియందలి మార్పున కిదియే కారణమని తెలియుచున్నది. (రూటరు)

శత్రువిమాన దాడి

లండను, జూన్ 30:—

మిడ్లండ్సులో శత్రువిమానదాడివల్ల కొంత నష్టము కల్గెననియు, చాలమంది దెబ్బతిరనియు తెలియుచున్నది ఇన్వాళ ఉదయాన్నే ఒక శత్రువిమానం ఇంగ్లాండు నైరుతిమూలగా ఎగురుతున్నట్లు దాన్ని క్రిందినుంచి సర్చిలైట్లతో కనిపెట్టి దానిమీద ఫిరంగులను కాల్చినట్లు తెలుసన్నది. బాంబులు పడ్డవి. కాని నష్టమేమీ కలుగలేదు. ఇంతవర కెవరికిగాని దెబ్బతగిలినట్లు తెలియదు. (రూటరు)

బెజవాడ మ్యునిసిపలు కౌన్సిలు

మరొక సంవత్సరము గడువు

బెజవాడ, జూను 29:—

బెజవాడ మునిసిపల్ కౌన్సిలు ఎన్నికలు అక్టోబరు నెలలో జరుగవలసియుండెను. ఈ మధ్యను కౌన్సిలువారు మరియొక సంవత్సరము పొడిగించవలసినదిగా కోరియుండిరి. గవర్నమెంటువారు ఇప్పుడున్న కౌన్సిలునే ఒక సంవత్సరం పొడిగించుచూ వుత్తర్వులు పంపిరని తెలియుచున్నది. (స్వ. వి)

అతిఖర్చుదారి అమెరికను బడ్జెటు

370 కోట్లడాలర్లలోటు

(రూటరు)

వాషింగ్టను, జూను 30:—

సుమారు 370 కోట్ల డాలర్లలోటుతో, ప్రభుత్వ క్రొత్త కోశసంవత్సరము సోమవారం నాడు ప్రారంభమగును. అమెరికాచరిత్రలో ఈసాలున క్రొత్త రక్షణ కార్యక్రమమువలన అతిఖర్చుదారి బడ్జెటు ఉండగలదు. అంతమునున్న కోశసంవత్సరము 960 కోట్ల డాలర్ల ఖర్చుతో రికార్డు పడ్డది. ఆదాయం 590 కోట్లు మాత్రమే.

"పాంజరు" సైనిక దళములు

1400 టాంకులను గలిగిన 2 'పాంజరు' దళములను యునైటెడు స్టేట్సు సైన్యము ఏర్పరచుచున్నదని సైన్యశాఖవారు తెలుపుచున్నారు. సైన్యంలో ఉండే అన్ని టాంకులు ఒకటిగా చేర్పబడును. అది మంచి బలముగా నుండును.

జర్మనీ ఫిన్లాండు వర్తక ఒడంబడిక

బెర్లినులో సంతకమగుట

(రూటరు)

హెల్సింకీ, జూను 29:—

జర్మనీ-ఫిన్లండుకు వర్తకము, చెల్లింపులనురించి ఒడంబడిక బెర్లినులో శనివారంనాడు సంతకము చేయబడినదని బెర్లిను వార్తాసంఘము తెలుపుచున్నది.

సోవియటుతో సంధివివరణ

మాస్కో, జూను 29:—

సోవియటు ఫిన్లండుసంధిలో ఉభయ పక్షములకు అతిమిత్ర దేశ హక్కులు ఇవ్వబడును. మొదటిసాలున 37½ లక్షల పౌనుల వ్యాపారము ప్రతి దేశానికి ఉండునని నిర్ణయించబడినది. ఫిన్లాండు పరభరాజేనే వస్తువులలో ఎలెక్ట్రికల్ సామానులు, రాగితీగె, తోళ్లు, కాగితము, వెన్న, మాంసము ఉండును. సోవియటు గోధుమ, నై, నూనెవస్తువులు, మాంగనీసు గైరికము, మాడి, పొగాకు వగైరాలు పంపును.

వ్యాపార సంభాషణలు

జర్మనీ, ఇటలీ, రుమేనియా, బల్గేరియా, యుగోస్లావియా, హంగరీ ప్రతినిధులు రోములో శనివారంనాడు కలిసి ఇటీవలి సంఘటనలనుబట్టి రాకపోకలు, వ్యాపారమునురించి చర్చించుకొన్నారని బెర్లినురేడియో తెలుపుచున్నది.

సంగ్రహ వార్తలు

బ్రిటిషు ఫాసిస్టు సంఘనాయకుడైన మాస్లీ గారిసతిని మామూలు దుస్తులుధరించిన పోలీసులు జకింగాంషైరులో వారియింట్లో అరెస్టుచేసారు. ఆమెతోడుండ బిడ్డతీసుకొని పోవచ్చునన్నారు. కాని, ఆమె బిడ్డనువదలి పోలీసువారి బండిలో వెళ్లినది. ఆతర్వాత పోలీసులు ఇల్లు సోదా చేసారు.

* * *

ఇరాకు విదేశాంగమంత్రి నూరీ సయ్యదు నేనానియు, న్యాయమంత్రి సయ్యదు నజీ షౌకతుగారున్ను అంకారాకు గత సోమవారం వచ్చిరి. టర్కీమంత్రులు, వారు కలిసి మాట్లాడుకొని, ఒండొరుల అభిప్రాయములు పరిపూర్ణముగా నున్నవని తెలుసుకొనిరి.

* * *

గతయుద్ధంలో సేవచేసి, 1920-24 లో ఆస్ట్రేలియా గవర్నరు జెనరలుకు అంగరక్షకుడుగా నుండి డార్వెలుపైరు, విల్టు షైరులలో పెద్ద భూస్వామియైన కెప్తానా జార్జి హెన్రీలేజ్ పాక్సు పిట్ రివర్సుగారిని ఇంగ్లాండు రక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేసారు.

* * *

యునైటెడు స్టేట్సులోనున్న 35 లక్షల విదేశీయులు రిజిస్టరుచేసి, వారి వ్రేలిముద్రలు తీసుకొనవలెననే బిల్లుపై అధ్యక్షుడు సంతకము చేసాడు.

గ్రామ మునసబు విషముత్రాగి మరణించుట

రివిన్యూసొమ్ము వాడుకొనెననునేరము

బందరు, జూన్ 29:-బందరు తాలూకా చోడవరం గ్రామమునసబు గాజైన శ్రీ పూచా రామస్వామి గారు విషముత్రాగి ప్రజాసాయములో యుండగా నిన్న మధ్యాహ్నము బందరు గవర్నమెంటు ఆస్పత్రిలో చేర్చబడి, సాయంకాలము మరణించెను. యీ మునసబు ప్రభుత్వపు రెవిన్యూ సుమారు రూ 200/-కాజేసెనని బందరు తహశీల్దారుగారు పోలీసువారికి రిపోర్టు చేసిరనియు, పోలీసువారు అరెస్టుచేయుదురని తెలిసి, విషము త్రాగి విషమస్థితిలో యుండగా నిన్న పోలీసువారు అతని యింటికి వెళ్లి మునసబును బందరు ఆస్పత్రికి చేర్చిరి. అప్పుడే బాటు మిల్లి పోలీసువారు మునసబు యిల్లు సోదాచేసి, విషము (ద్రావకము) యున్న సీసాను, గవర్నమెంటు చిహ్నాలను తీసుకొని వెళ్లిరనియు, తెలియుచున్నది. యీ రోజున బందరు రాబర్టుసన్ పేట పోలీసువారు శవపరీక్ష చేసిరి. (స్వ.)

బెంగాలు అసెంబ్లీ

మైమెన్సింగుకు కాంగ్రెసు అభ్యర్థి

సైనిటాల్, జూన్ 30:—

బెంగాలు అసెంబ్లీకి తూర్పు మైమెన్సింగు నియోజకవర్గమునుంచి పతీశచంద్రరాయి చౌదరిగారిని కాంగ్రెసు అభ్యర్థిగా బెంగాలురాష్ట్ర కాంగ్రెసు సంఘము సూచించగా కాంగ్రెసు అధ్యక్షుడు అంగీకరించినట్లు తెలియుచున్నది

(1వ పేజి తరువాయి)

చుంకింగు ప్రభుత్వానికి సప్లయిమార్గములు ఆక్రమింపబడెను

వాంకింగు, జూను 29:—

వైనాలోనున్న జపాను సైనికాధికారులు నేడు గావించిన ప్రకటనలో "హాంకాంగు, బ్రిటిషువారు కవులుకు తీసుకొనియున్న కాలూను ప్రాంతముల మార్గముగుండా చుంకింగు (చైనా స్వతంత్ర) ప్రభుత్వమునకు పంపబడుచున్న సప్లయిలు అన్నియు పూర్తిగ అరికట్టబడెనని దెలిపిరి.

జపానుసైన్యము లిండుక్షగాను జూన్ 23 తేదీన బీయులు దెరి కాలూనుపరిహద్దుల ప్రవేశించి, ఆప్రాంతమున చైనా సరిహద్దులలోగల ప్రధాన మగు ప్రదేశములను నన్నిటిని ఆక్రమించిరి. ఇందువలన హాంకాంగునుండి చుంకింగు ప్రభుత్వమునకు సప్లయిలువచ్చు మార్గము లన్నియు నిరోధింపబడెను ఇకమీద ఇచటనుండి జపాను సైన్యములు ఎట్టిచర్యనైనను దీసుకొనగలస్థితియం దున్నవి.

ఇండో-చైనా ఖాళీ

బటేవియా, జూను 29:—

పరాసుస్త్రీలను పిల్లలను ఇండో-చైనానుండి ఖాళీచేసి ఆస్ట్రేలియాకు తీసుకొనివెళ్లుచుగాను —ఇండోచైనా అధికారుల కోరికమీద—ఒక డచ్చివిమానము నేడు ఇచటనుండి బయలుదేరి వెళ్లినది. ఇంకా మరికొన్ని విమానములుగూడ బయలుదేరి వెళ్లనున్నవని తెలియుచున్నది

ఆర్థిక, పదార్థ సంపత్తి సమీకరణము

టోకియో, జూను 29:—

జపానుకు గల ఆర్థిక, పదార్థ సంపత్తినంతను గూడ ఈ సంవత్సరము పూర్తిగ సమీకరించి ఉపయోగమునకు సిద్ధపరచుటకుగాను, జపాను మంత్రివర్గమువారు నేడొక కార్యక్రమ ప్రణాళిక నామోదించిరి. ఈ కార్యక్రమము ప్రకారము, హోంసాలున, ఇనుము, బొగ్గు, నూనె, విద్యుచ్ఛక్తి మొదలగు వాని యుత్పత్తి చాల అధికమొనర్చబడును.

ఇకగాక దేశీయ యెగుమతి వాణిజ్యము నభివృద్ధిపరచుటకుగూడ ప్రభుత్వమువారొక కార్యక్రమ ప్రణాళిక నామోదించిరి. దీని ప్రకారము రెండు కమిటీలు క్రొత్తగా స్థాపింపబడును. అందొకటి ఎగుమతి ముడిపదార్థములను అన్నిటిని కొని వానిక్రయములకు సంబంధించిన వ్యవహారముల జూచును. రెండవకమిటీ, ఎగుమతుల కంట్రోలుకు సంబంధించిన పనులను నిర్వహించును (రూటరు)

సాధన ఔషధాలయ — డక్కా (బెంగాలు)

(సుప్రసిద్ధ ఆయుర్వేద నిలయము)

ప్రపంచమున వివిధ ప్రాంతములందు బ్రాంచీలు మరియు ఏజన్సీలు కలవు.

మదరాస్ సెంటరు:—17 ఎ, బ్రాడ్వే, మదరాస్.

అధ్యక్షుడు—జోగేశ చంద్రఘోష్.

ఆయుర్వేదశాస్త్రి యం. ఏ, యఫ్., సి యస్. (లండన్) యం. సి. యస్. (అమెరికా)

ఇదివరలో భగల్పూర్ కళాశాలలో రసాయనశాస్త్ర పండితుడు.



సంప్రదింపు క్యాటలాగు ఉచితము.

నేషనల్ ఇండియన్

లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(ప్రధాన కార్యాలయము:—కలకత్తా)

పెట్టుబడులపై రాబడి చాలా హీనంగా ఉన్న ఈ రోజుల్లో మా

నాన్ - ప్రాఫిట్ పట్టాకు మించినదిలేదు.

ఆ పట్టావలన అత్యధికమైన సంరక్షణ అతి తక్కువ ప్రీమియముతో బడయగలరు.

వివరములకు నేడే వ్రాయండి:

టి. వి. రాఘవయ్య,

మేనేజరు, 12, మిషన్‌రో, తేక కలకత్తా.

బ్రాంచి కార్యదర్శి, 334, తంబుసెట్టి వీధి, తేక జి. టి. మద్రాసు.

సబ్-ఆఫీసు, బెసెంటురోడ్డు, బెజవాడ

అమెరికా ప్రెసిడెంటుపదవికి అభ్యర్థి

విండెల్ విల్కీగారు

అమెరికాలోని నాజీప్రచారభంగము

లండను, జూన్ 28:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షపదవికి పోటీచేసెడి అభ్యర్థిగా విండెల్ విల్కీగారు ఫిలడెల్ఫియాలోని రిపబ్లికను పక్షమువారిచే నామినేషను చేయబడెను. యుద్ధము ఆరంభమైనప్పటి నుండియు అమెరికాలోని నాజీప్రచారము ఎక్కువైనది అయినప్పటికి యుద్ధములో అమెరికా జోక్యము కలుగజేసి కొనరాదనే సిద్ధాంతము ప్రబలమగుండెను. అచటి నాజీ అభిమానులు యీవిధంగా ఎంత ప్రచారము చేసినప్పటికిని, వారి ప్రయత్నములు ఫలించుటలేదు.

అమెరికా అధ్యక్షపదవికి అభ్యర్థిగా విండెల్ విల్కీగారు నామినేషను చేయబడుట యేయింటికు తార్కాణము. వీరు ప్రజాస్వామ్య ప్రభుత్వ ధర్మములను రక్షించవలెనను స్థిరసంకల్పముగలవారు. యిటువంటి ప్రముఖుడు అమెరికా ప్రెసిడెంటు పదవికి వచ్చేయెడల యింగ్లాండుకు చాలా సంతోషదాయకమైన విషయము.

ఫిలడెల్ఫియా, జూను 28:—

ఈ అభ్యర్థిత్వమునకు నామినేషను చేయదగిన వారిని ఎన్నుకొనుటలో విండెల్ విల్కీగారికి వేయివోట్లు వచ్చియుండవలసినవి 998 వోట్లు వచ్చెను. పెన్సిల్వేనియా ప్రతినిధివర్గము ఏకగ్రీవముగా వోటు నిచ్చుటవల్ల ఆఖరు క్షణంలో విల్కీగారికి హెచ్చువోట్లు లభించెను.

ఈయన 48 సం॥ వయస్సుగల న్యాయవాది. ఈయన అభ్యర్థిగా నామినేటు చేయబడుటవల్ల అమెరికాలోని రిపబ్లికను పక్షమువారి సిద్ధాంతములు మారినవి కాసమును అన్వయమును విల్కీగారి వల్లనే రిపబ్లికను పక్షము కొంతనూతన సంస్కారమును పొందగలదు.

విల్కీగారి జీవితవిశేషములు

విల్కీగారు విశేషంగా లోకమర్యాదలను లాంఛనములను పాటించేవారుకారు. ఏదైనా ఒకవిషయమును గూర్చి వాదన ప్రారంభించేయెడల, తాను చెప్పదలచిన విషయములకు ఆధారప్రమాణములుగా అనేకసంఖ్యావివరములను లేదీలను శాస్త్ర విషయములను, చరిత్రాంశములను శరపరంపరగా వర్షించగలరు. వాదన జోరుగా సాగుచున్నకొలది వారి కంఠము కూడ ఎర్రబడుచుండును. తన ప్రతిపక్షి తన వాదనకు లొంగిపోయినయెడల విల్కీగారికి కొంచెము అసహ్యంగా ఉంటుంది. ఇంత సమర్థతతో వాదించగల విల్కీగారు సాలీనా 75 వేల డాలర్లు సంపాదించుచున్నారు. కాని యీయనకు సొంత మోటారుకారు లేదు. ఒకవేళ మోటారుకారును ఆయన స్వయంగా నడిపించవలసినయెడల ఆయన యేదోవిషయమై మనస్సులో తర్కించుకుంటూ పరధ్యానంగా ఆవారావాకేళులలో చేతిలోనున్న మోటారు స్టీరింగు చక్రమును విడిచిపెట్టగలడు.

ఆయనకు జేబుగడియారం కూడా లేదు. ప్రక్కనున్న బౌకర్ల ద్వారా టైము అడిగి తెలుసుకొనుచుండును. ఆయన ప్రయివేటు కార్యదర్శి ఆయన అడిగినప్పుడెల్ల టైము ఎంత అయిందో ఆయనకు చెప్పుచుండవలెను. ఆయన ఎప్పుడు తల క్రాపింగుచేయించుకోవలెనో ఆయనయొక్క ప్రయివేటు సెక్రటరీ ఆయనకు చెప్పుచుండవలెను. ఆయనదుస్తులను ఇస్త్రీచేయించడం పనికూడా ఆయనయొక్క ప్రయివేటు సెక్రటరీగారిదే.

విల్కీగారి తాతగారు జర్మనీనుండి 1848 సం॥లో వెడలిపోయి అమెరికాకు వచ్చిరి. విల్కీగారి తండ్రిపేరు హెల్మన్ విల్కీగారు. ఆయన కూడా న్యాయవాది. ధనవంతుడైన భూస్వామి, ఇండియానాలోని ఎల్వుడ్ అను పట్టణములో నివసించుచుండేవారు. విల్కీగారి తల్లిగూడా గొప్పన్యాయవాదిగానుండెను ఇండియానాలోని న్యాయవాద మండలిలో ఆమెయే మొట్టమొదటి స్త్రీన్యాయవాదినిగా నుండెను. ఆమెకు 6 గురు పిల్లలు. వారిలో విండెలుగారు 3వ సంతానము. ఆమె తన భర్తకు న్యాయవాదవృత్తిలో చాలా సహాయము చేయుచుండేది. ఎల్వుడ్ పట్టణము సమీపములో రీనాలు జెల్లించే గ్యాసు సహజంగా ప్రకృతిలోనే సమృద్ధిగా లభిస్తూ ఉండేది

1892 సం॥లో విండెలు విల్కీగారు జన్మించిరి. 1893 సం॥లో విల్కీ కుటుంబమునకు ఆర్థికంగా చాలా చిక్కులు తటస్థించెను.

విల్కీ కుటుంబమువారు ఆస్తులు ఎల్వుడ్‌లోని తమ స్వగృహమును విడిచివెళ్లిపోయిరి. విల్కీ కుటుంబమువారు ఇంటిలో 6 వేల గ్రంథములు గల గ్రంథాగారము ఉండేది. వారిలో ఏకోఒక విషయమునుగూర్చి ఎప్పుడును రాద్ధాంతసిద్ధాంతము జరుగుతూ ఉండేది. పిల్లలును నిద్రలేపునప్పుడు కూడ తండ్రివచ్చి ఆ గ్రంథబంధములలోని సుప్రసిద్ధవాక్యములను ఎగువుగా సద్యభాగ్యములను చదువుచు వారిని ప్రబోధించి నిద్రలేపేవాడు.

1909 సం॥లో విండెలువిల్కీగారు బ్లూమింగటను విశ్వవిద్యాలయములో చదువుచుండెను. ఆ విశ్వవిద్యాలయంలో మాచి రాజకీయవేత్తయని పేరుగడించెను. పాగాకువముగూడా ఉండేవాడు. సామ్యవాదము బోధిస్తూ ఉండేవాడు. విశ్వవిద్యాలయాధికారులవిూదనే విద్యార్థులను తిరుగుబాటు చేయువలసినదిగా బోధించేవాడు. కాలక్రమేణ విల్కీగారు సామ్యవాదమునువదలి పెట్టిరి. ఆయన గురువులయిన జేటాతేటాపిగారి ధోరణిలోనికి దిగిరి.

1916 సం॥లో విల్కీగారు న్యాయశాస్త్ర పట్టభద్రునిగా పొంది ఎల్వుడ్ న్యాయవాద వృత్తియందు ప్రవేశించిరి. గత 1914 సం॥లో అయిరోపా యుద్ధము ప్రారంభమైనప్పుడు విల్కీగారు న్యాయవాదవృత్తిని విసర్జించిరి. జర్మనులయెడల ఆయనకు ఆయనకుటుంబమునకు వంశపరంపరగా అమితమైన ద్వేషము ఉండేది. ఆ యుద్ధంలో జులలో వెండెలు విల్కీగారు పటాలములో చేరి లెఫ్టినెంటుగా పని చేసిరి. సైనికపట్టుబట్టాలు ఆయనకు రుచించలేదుగాని ఫిరంగులను కాల్చడం ఆయన బాగా నేర్చుకున్నాడు

క్యాంపులో సైనికశిక్షణపొందుచుండిన కాలమందు ఎడిత్ అను ఆమెతో వీరికి పరిచయము ప్రణయము ఏర్పడింది. ఆమె ఎల్వుడ్‌లో గ్రంథాగారమునకు మేనేజరుగా ఉండెను. పెండ్లిముహూర్తము నిర్ణయించుకోబడెను కాని అమితంగా మందు తరియాటవల్ల ముహూర్తం నాటికి విల్కీగారు చేరలేకపోయెను రెండుగోజులు ఆలస్యంగా చేరెను. కాని ఎడితే విల్కీ ఆయనను అనాడే వి-

[illegible] బిత్రీ గారు ప[illegible] వ్యాయ విచారణ చేయబడిన సోజ్జులతాపూర వాదించుటలో విల్కీగారు పనిచేసిరి. ఆక్రోనులోని న్యాయశాస్త్ర డిపార్టుమెంటులో అటుపిమ్మట పనిచేసిరి. అటుపిమ్మట మాతర్ అండ్ సెన్బిటు అను వ్యాజ్యనిర్వాహకుల వ్యాపారపు కంపెనీలోచేరి పనిచేసిరి. ఓహియోపవర్ అండ్ లైటు కంపెనీవారి న్యాయవాదిగా పనిచేసెను. అతడు రాజకీయ వ్యవహారములలో కూడా ప్రవేశించి పనిచేసెను.

1929 సం॥లో బెర్నార్డు కొపెనుకొజుగారు 11 పెద్ద వ్యాపార సంఘములను ఒక్క సమష్టి మండలిగా కేంద్రీకరించిరి. దానికి న్యాయశాస్త్ర సలహాదారుగా వెండెలు విల్కీగారు నియమింపబడిరి. కాబ్‌గారు ఆ వ్యాపార సంఘముయొక్క అధ్యక్షపదవినుండి విరమించిన పిమ్మట వెండెలు విల్కీగారిని అధ్యక్షునిగా చేసిరి.

రూజువెల్టుగారు ప్రారంభించిన యుద్ధమునకు 1932 సం॥లో విల్కీగారు 150 పిల్లింగులను చందాగా యిచ్చిరి. రూజువెల్టుగారికి విల్కీగారికి కొలది విషయములలోనే అభిప్రాయాలు ఏకీభవించియుండెను.

అమెరికాలోని మందగించిన వ్యాపారమును పునరుజ్జీవింపజేయుట కొరకై రూజువెల్టుగారు క్రొత్త ఏర్పాట్లు క్రొత్త నిబంధనలు గావించిరి. విల్కీగారుకూడా తమ వ్యాపారసంఘములో చేసిన వ్యాపార సంస్థలనుకూడా తదనుగుణముగా ఉద్ధరించిరి. విద్యుచ్ఛక్తి వినియోగమును వృద్ధిపరచుటకై విద్యుత్ పరికరమును అమ్ముచు నిమిత్తమై 600 మంది మనుష్యులను ఆయన నియమించెను. గ్రామములలోకూడా తమ వ్యాపారపు కంపెనీయొక్క కౌన్సిలయములను ఏర్పాటుచేసిరి. ఈవిధంగా చేయుటవల్ల విద్యుచ్ఛక్తి ఖర్చు కొంత హెచ్చెను. విద్యుచ్ఛక్తి రేట్లుకూడా తగ్గింపబడెను. 1933 సం॥లో మిండెలు విల్కీగారి విద్యుచ్ఛక్తిసప్లయి కంపెనీకి వ్యాపారం పన్నగిల్లి ఆదాయమునకు మించిన ఖర్చుఏర్పడి 8 లక్షల పిల్లింగుల ద్రవ్యం లోటువచ్చెను. కాని గత మేనెల 31 తేదితో అంగీకృతమైన సంవత్సరమునందు 57 లక్షల 47 వేల పిల్లింగుల లాభమువచ్చెను.

టి. వి. ఏ కంపెనీకూడా విద్యుచ్ఛక్తి సప్లయిచేసే కంపెనీ అయియున్నది. పెన్సిల్వేనియాలోని విద్యుచ్ఛక్తి సప్లయికంపెనీలన్నియు తానే కళవరమికొని నడిపించవలెనని డేవులైలెంతాలుగారు యత్నించుచుండిరి. అందువల్ల వెండెయ విల్కీగారి సి. అండ్ యస్ కంపెనీవారికిని లైలెంతాలుగారి కంపెనీకిన్ని పోటీరాకుండను ఇరువురు ఒకటబడిక ఏర్పడికొనిరి. ఆనుకూలబడిక 1937 సం॥లో అంత మొందెను. టి వి ఏ కంపెనీకి సరాయ పన్నులేదు. పోస్టేజిభుగ్భుకూడా లేదు. చాలా చౌకగా విద్యుత్తుసప్లయి చేయుచుండెను. వెండెలుగారు తమ విద్యుత్తుసప్లయి కంపెనీని కూడా గవర్నమెంటువారే తమ ఆజమాయిషీలో పూర్తిగా ఉంచుకొనవలసినదిగా కోరిరి. కాని ప్రయోజనము లేకపోయెను టి. వి. యే. కంపెనీకి గల సరుపాయ సౌకర్యములు తనకు ఉన్నట్లయితే వారికంటె నూటికి 85 వంతు చౌకగా విద్యుత్తు తాను సప్లయిచేయగలనని వెండెలు విల్కీగారు చెప్పిరి. కానిలైలెంతాలుగారు నవ్విరి. తమ కంపెనీయొక్క ఆస్తులనన్నింటినిటి. వి. ఏ. కంపెనీకి అమ్మివేసెదనని చెప్పిరి కాని లైలంతాలుగారు అదేరానికి ఒప్పలేదు. వీరి కంపెనీ తాలూకు యావదాస్తి యొక్క కిమ్మతు 100 కోట్ల డాలరుల వరకు ఉండును

విద్యుత్తు సప్లయి కంపెనీలను ప్రయివేటు ఆసాములే నిర్వహించుట సంచితనియు ప్రజాపరిపాలన సంఘములు నిర్వహించుట యుక్తముకాదనియు వెండెలువిల్కీగారు ప్రచారము సాగించిరి.

అమెరికా పార్లమెంటువారు టి.వి ఎ.విద్యుత్ సప్లయికంపెనీ విషయములో చాలా రంధ్రాన్వేషణ చేయుచున్న యీసమయంలో వెండెలుగారి ప్రచారం కొంతవరకు పని చేసింది. అదిన్నీగాక, 1940 సం॥లో అమెరికా ప్రెసిడెంటు పదవికి అభ్యర్థిగా నుండదగిన అర్హతను గొప్పవ్యాపారస్థుడు ప్రజాస్వామ్యపక్షపాతియని (రిపబ్లికనుపార్టీవాడు) యీలోడే అగుబవల్ల యీయన ప్రచారం కొంతవరకు పనిచేసింది

నేడు అమెరికాలోను రాజకీయరంగంలో విండెలు విల్కీగారే ప్రముఖుడై అగ్రేసరుడెయున్నాడు. పెద్ద వ్యాపారాధికారి విద్యుచ్ఛక్తి సప్లయి కంపెనీ వ్యాపారాధికారి స్వేచ్ఛా వ్యాపారము స్వేచ్ఛాభినివేశావకాశము ఇరియే సంఘముయొక్క అర్థికాభివృద్ధికి మూలమా తములని ఆయన సిద్ధాంతము రూజువెల్టుగారు అమెరికా వ్యాపారమును పునరుజ్జీవింపజేయుటకై ప్రభుత్వసహాయమును వ్యాపార సంఘములకు చేయవలెనని సంకల్పించియుండిరి. ఈ వ్యాపార ప్రోద్బలప్రభుత్వ సహాయ పద్ధతిక్రమమైనదికాదనియేవిల్కీగారిసిద్ధాంతము రాబోయే అమెరికా అధ్యక్షపదవికై జరుగనున్న ఎన్నికలలో రూజువెల్టుగారి సిద్ధాంతములకు పరీక్షాసమయము రానున్నది. రూజువెల్టుగారెట్లు వాదించి సమర్థించుకొనెదరో చూడవలసియున్నది.

యుద్ధప్రచారసంఘములు

కాకినాడ

జూన్ 28:—తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు ఎ. సి వుడ్‌హౌస్‌గారి అధ్యక్షతక్రింద యుద్ధపరిస్థితుల గురించి తెలియజేయుటకుగాను నిన్న సాయంకాలం పి. ఆర్. కాలేజీ ఆవరణలో బహిరంగసభ జరిగెను. హాలు క్రిక్కిరిసియుండెను. జిల్లావార్‌కౌన్సిలు జాయింటు కార్యదర్శి రావుసాహెబు కొవలి సీతారామయ్య, శ్రీ సిద్ధావ రామస్వామి, కాలేజీ ప్రిన్సిపాలు, దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి, రావుబహద్దర్ దామోదర కృష్ణమూర్తి, మున్సిఫు ఆరామదు మరీఫ్, రోళ్లసీతారామయ్య, ఉప్పులూరి భీమశంకరశాస్త్రి, దివరెండు ఇ. ఎల్. క్వర్క్, మెక్లారిన్ హైస్కూలు ప్రిన్సిపాలు మాదిరెడ్డి సీతారామయ్యగార్లు యుద్ధపరిస్థితులు వివరించి, బ్రిటనుకు పూర్తియైన సహాయము చేయవలసినదిగ ప్రజలను హెచ్చరించుచు ఉపన్యసించిరి.

కలెక్టరుగారు ప్రజలు తత్తిల్లకూడదనియు, లేనిపోని అసత్యపువార్తలు ప్రచారముదేయరాదనియు బ్యాంకులలోనే సొమ్ములు దాచుకొనుట క్షేమకరమనియు హెచ్చరించుచు ప్రసంగించిరి. హిందూదేశమునకు ఎంతమాత్రము ప్రమాదము లేదని చెప్పవారితో తా మేకీభవింపజాలమనిరి. కాబట్టి హిందూదేశ రక్షణనిమిత్తము వలయు ఏర్పాట్లను కావలసిన నిధిని దేశీయులు సమకూర్చవలెనిరి. నాజీ, ఫేసిస్టు, బోల్షివిస్టు విధానాలు హిందూదేశమునకు ప్రమాదకరమని నొక్కివక్కాణించిరి. కాబట్టి బ్రిటనుతో సంపూర్ణ సహకారమొనరించి యుద్ధనిధికి ధనము చందాగా నివ్వవలసినదని కోరిరి. (స్వ. వి.)

నెల్లూరు

జూన్ 27:—నెల్లూరుజిల్లా యుద్ధప్రచార ఉపసంఘమువారు చేరు రావుబహదూరు ఆమంచర్ల కృష్ణరావు పంతులుగారి అధ్యక్షతక్రింద సమావేశమై కరపత్రములను అచ్చువేయించవలసినదిగానున్ను గ్రామములలో ప్రచారము చేయవలసినదిగానున్ను, నినామాలు చూపించవలసినదిగానున్ను తీర్మానించిరి. (స్వ. వి.)

గుంటూరు

జూను 27:—మొన్న సాయంకాలం గుంటూరు జిల్లాకలెక్టరుగారి దర్బారుహాలులో యుద్ధకమిటీని యేర్పాటుచేయు నిమిత్తమై ఒక సభ చేయబడెను. జిల్లాకలెక్టరుగారైన వుడ్ దొరగారు అధ్యక్షత వహించిరి. సుమారు 500 మందికి పైగా హాజరైరి. జిల్లాకలెక్టరుగారు ప్రస్తుత యుద్ధ పరిస్థితులను గురించి విపులముగ మాట్లాడి ప్రతివారును బ్రిటిషు ప్రభుత్వమునకు తగిన విధముగ సహాయము చేయవలసినదని కోరిరి.

తరువాత 11 మంది కార్యనిర్వాహక సభ్యులు గల ఒక యుద్ధ సంఘమును యేర్పాటు చేసిరి. (స్వ వి)

భీమవరం

జూన్ 28:—ప్రస్తుతము జరుగుచున్న యుద్ధమునకు మనుష్యుల సహాయము విశేషముగా కావలసి ఉన్నందున నిన్నటిదినమున అసిస్టెంటు రిక్రూటింగు ఆఫీసరుగారను జమేదార్ రాములుగారు యీ పురము విచ్చేసినారు డిప్యూటి కలెక్టరు శ్రీ బి. జోగప్పగారి కృషివలన సుమారు 200 మంది వచ్చినారు. గాని 57 గురను మాత్రము సెలెక్టు చేసినారు. మరిన్నీ యిదివరలో మిలటరీలో పనిచేసి ప్రస్తుతం యిక్కడ ఆఫీసులలో పనిచేయుచున్న వార్లలో 7 గురను వెంటనే డ్యూటీకి రావలసినదిగా ఉత్తర్వులు వచ్చినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

పంజాబు అసెంబ్లీ అవసరసభను జరుపగోరుట

లాహోరు, జూను 28:—

పంజాబు అసెంబ్లీలో ప్రతికూలపక్షానికి చేరిన 5గురు సభ్యులను మరి పెక్కుమంది పొలిటికలు వర్కరులను అరెస్టుచేయ్యడమును గురించి ఆలోచించేందుకు సాధ్యమైనంత త్వరలో లాహోరులో పంజాబు అసెంబ్లీ అవసరసభను జరపవలెనని అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ ఉపనాయకుడు చాదరీ కృష్ణగోపాలదత్తగారు ప్రధాన మంత్రి సర్ సికందరుగారికి యీవాళ తంతివార్తను పంపారు. (అ. ప్రె.)

గవర్నరు యుద్ధనిధి

మదరాసు గవర్నరు విన్నపము

గవర్నరుగారు చెన్నరాష్ట్ర ప్రజలకు యీదినమున విన్నపము ప్రకటించిరి:—

సోమవారం 17 వ తేదీ మదరాసులో చెన్నరాష్ట్ర యుద్ధసంఘ ప్రారంభోత్సవమున మదరాసు గవర్నరు యుద్ధనిధిని స్థాపింపదలచితిని తెలిపియుంటిని. యుద్ధసహాయమునకు యీ రాష్ట్రంలో అనేక సంస్థలు ఆపుడే ప్రారంభించిన చందాల వసూళ్లు కేంద్రీకరించి, అన్ని యత్నములు ఒకేమార్గమున కొనసాగుటకై యీ నిధి స్థాపించబడును. ఇపుడున్న గవర్నరు యుద్ధ ధర్మము చిన్నపంచిధి గవర్నరున్ను వారుఘడులో చేర్చబడి, చెన్నరాష్ట్ర యుద్ధసంఘ ఆర్థికోపసంఘంచేర్వహింపబడును.

ఇండియాప్రభుత్వంవారు డిఫెన్సు బాండ్సు, డిఫెన్సు సేవింగు సర్టిఫికేటులు వసూలుచేయుచున్నారు. ఇందు ఎవరికి శక్త్యనుసారం వారు డబ్బు చెల్లించి, యీయోపనేకాక ప్రపంచాన్నంతా చేజిక్కించుకొనదలచిన శత్రువు నుండి యీ దేశాన్ని రక్షించుటకు తోడ్పడవచ్చును. ఈ శత్రువు ఆశ్రలణచివేయకున్నచో హాలండు డెన్మార్కు, మన్నగుదేశములకు చివరకు ఫ్రాంసుకు పట్టిన స్థితియే ఇంగ్లాండు ఇండియాలకు యీరెండు సామ్రాజ్యదేశములకు గూడ పట్టగలదు. బ్రిటిషుసామ్రాజ్యమే యిపుడు జర్మనీకి ముఖ్యనిరోధముగనున్నదని అందరికి తెలిసియేయున్నది. ప్రభుత్వమునకు ద్రవ్యమిచ్చియే కాక, యీర విధముల సరకిచ్చియు, సేవచేసియు, తమ ప్రాణమాన ధనములకు స్వాతంత్ర్యమునకు కలిగిన యీముప్పును తొలగించుటకు తోడ్పడ అనేకులు సంసిద్ధులైయున్నారని వైస్రాయిగారు ఎరుంగుదురు. కావున గవర్నరులు తమరాష్ట్ర ప్రజలకు విన్నవింపగోరిరి. అందుకే నేను నిధిని ప్రారంభించితిని. ఇందు దమ్మిడీలు అణాలు రూపాయలు ఎంత చిన్న మొత్తములేసినను కృతజ్ఞతతో స్వీకరించబడును. ప్రత్యేక ప్రయోజనములు సూచించుచు చందాలుసంగినచో అవి ఆపనులకే ప్రయోగించబడును. వ్యక్తులు, క్లబ్బులు, సంఘాలు విమానాలు టాంకులు వైద్యనికిత్స బండ్లు ఏవైన దానముచేయవచ్చును.

అట్టివస్తువులు ఎన్నో అవసరము. టాంకులు విమానాలు మున్నగు ఆయుధసామగ్రి చాలకుండుటచేతనే శత్రువు శాంతియుతమగు జీతాలకు వాశ్వసం చేయగల్గెను. ఇంతేకాక రెడ్రాస్సు, అంబులెన్సు, గృడ్డిసిపాయినిధి, నౌకాదళం, విమానదళములు మున్నగువాటన్నింటికి వేరు వేరుగ ధనమొసంగవచ్చును. యుద్ధనిధికి సహాయం చేసినచో శత్రువుతో మిమ్ము రక్షించుటకు యుద్ధరంగమున కష్టపడుచున్నవారి పాక్యమునకు తోడ్పడుచున్నారన్నమాట. ఆయుధసహాయము చేసినచో శత్రువుతో పరిపూర్ణ సత్తువతో పోరాడుటకు మన సైన్యమునకు తోడ్పడిన వారగుదురు.

అపుడే పలువురు వ్యక్తులు యీ విషయమున శ్రద్ధతీసుకొని డబ్బు వసూలు చేసిరని నే నెరుంగుదును. ఈ యత్నములన్ని ఒకటిగా జతచేసినచో యెక్కువ మేలుకలుగును. కావున నా విన్నపమునకుంటే వసూలుచేసిన వారు అదివ్యమును గవర్నరుయుద్ధనిధిలో చేర్చగోరెదను. అర్థికోపసంఘకార్యదర్శి పోస్టుబాక్సు 66, మదరాసు అని పంపవచ్చును. లేదా ఇంపీరియలు బ్యాంకు శాఖలన్నింటిలో డబ్బుచెల్లించి కార్యదర్శికి అది ఎందుకొరకు ఉపయోగించవలెనో వ్రాయవచ్చును. ప్రత్యేకంగా ఉద్దేశం చెప్పవున్నచో, నాజీజులం అరికట్టు యుద్ధమునకు యిది వినియోగించబడును.

జిల్లాలలో కలక్టరులు అధ్యక్షులును యీ నిధి కొరకై ఉపసంఘములు నియమించుటకు ఏర్పాటు చేయబడినవి. వీటిద్వారా రాష్ట్రమంతటియత్నములు కేంద్రీకరింపబడగలవు. రాజభక్తిగల సామ్రాజ్య ప్రజలందరి తోడ్పాటు యిందు అవసరము. యుద్ధంలో జర్మనులు గెలిచినచో ఇంగ్లాండునకు సామ్రాజ్యమునకు ఎట్టి దుస్థితి రాగలదో అపుడే మూడనలగలవు. హిటరును ఓడి చచ్చుటకు నమ్మకంగలదు. కాని చాలకాలంపట్టును. విశేష కృషిజరుగవలసియుండునని భయమగుచున్నది. ప్రతి వ్యక్తియు తమ శక్తికొలది ద్రవ్యమో సరో, యీ యుద్ధనిధికి ఒసంగి ఆయుధ సామగ్రి తయారుచేసి యుద్ధం కొనసాగించుటకు తోడ్పడవలెను.

అత్యంత త్యాగంచేసి కాని శత్రు దాడినరికట్టి భావిసంపద మనకు మనబిడ్డలకు, మనుమలకు బడయజాలము. అందరు ధైర్యముతో తోడ్పడెదరని నమ్ముచున్నాను.

ఆంధ్రదేశ భీమాపట్టాదార్ల సమావేశము

బెజవాడ, జూను 21:—

వాయిదా వేయబడిన 4-వ ఆంధ్రదేశ భీమాపట్టాదార్ల సమావేశము బెజవాడలో జూలై 21. 22 తేదీలందు జరుగును. శ్రీ చుండూరు వెంకటరెడ్డిగారు ఆహ్వానసంఘాధ్యక్షుడుగా ఎన్నుకోబడి యున్నారు.

ఉదయశంకర్ నాట్యబృందంలోని స్త్రీ

అల్మోర, జూను 27:—

మిస్. జ్లాంకేస్లావ్ అను ఆస్ట్రియా యూదుజాతి యువతి కాశీలో ఉపాధ్యాయినిగా నుండి ఉదయశంకరుని పాఠశాలలో చేరినది. ఇచ్చటనే ప్రభుత్వముచే నిర్బంధములో నుంచబడినది.

కలకత్తా స్టాకుఎక్సుఛేంజి మార్కెటు

జులై 3 వ తేదినుండి తెరవబడును

రొక్కపు వ్యాపారము మాత్రమే జరుగును

కలకత్తా, జూను 29:—

అంతర్జాతీయ పరిస్థితులనుగురించి విపరీత వదంతులు వ్యాపించుటవల్ల అన్నిరకముల వాటాల ధరలు పడిపోవుటచే మే 21 వ తేదిన కలకత్తా స్టాకు ఎక్సుఛేంజిమార్కెటు మూయబడెను. మరల మార్కెటు తెరవవిషయమై కలకత్తా స్టాకు ఎక్సుఛేంజి అసోసియేషనువారు నేటిదినము సమావేశమై ఈ క్రింది తీర్మానములు గావించిరి:—

(1) జులై 3 వ తేది బుధవారమునుండి కలకత్తా స్టాకు ఎక్సుఛేంజి మార్కెటు తెరవబడును. మధ్యాహ్నము 12 మొదలు మూడు వరకు మాత్రమే మార్కెటు తెరచియుంచబడును ప్రభుత్వపు సెక్యూరిటీలు, డిబెంచర్లు, ప్రిఫరెన్సు షేర్లు రయిల్వే షేర్ల వ్యాపారము మాత్రమే జరుపబడును.

(2) వ్యాపారమంతయు రొక్కమునకే జరుపబడును. విక్రయమైన వాటాలను మరుసటిదినమే డెలివరిచేయవలెను. మరుసటిదినము డెలివరికాని పక్షమున విక్రయమును రద్దుచేసికొనుటకు కొనువారికి హక్కుయుండును. ఈవిషయమై తగాదాలను స్టాకుఎక్సుఛేంజి అసోసియేషనువారు, పరిష్కరించెదరు.

(3) మామూలుపద్ధతులప్రకారము ప్రభుత్వపు సెక్యూరిటీల డిలివరీలు జరుగును.

లండను మార్కెట్టు

(యూ. పి. కేబిల్)

లండన్, జూన్ 29 —

నేటిదినము లండను మనీమార్కెటులో 6022 లక్షలపౌనుల విలువగల కరెన్సినోట్లు చలామణి యగుచుండెనని అంచనావేయబడినది. యుద్ధపు ఋణపత్రముల నిష్క్రయమువల్లను జూలై 1 వ తేది వాయిదా పరిష్కారపుతేది యగుటచేతను డబ్బుకు కొద్దిగ కసాల ఏర్పడెను. ట్రెజరీబిల్లుల డిస్కౌంటురేటు 1 పౌను 5.22 పెన్నీలగనుండెను. కడదినవారమునకూడ ఈరేటుకే బిల్లులు డిస్కౌంటు చేయబడెను. వాల్‌స్ట్రీటువ్యాపారం నిలకడ తేరుకుండెను.

కాకినాడ బండ్లవారి కష్టాలు

కాకినాడ, జూను 27:—ఈనెల 23 తేది కాకినాడ బండ్లసంఘం అధ్యక్షులు శ్రీచిలుకుల సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను సంఘ సమావేశం జరిగింది.

పెట్రోలుకేటాయింపును తగ్గించవలసిన దనిన్నీ, సరుకులు బండ్ల కత్తుంపువేసి, దించు నప్పుడున్ను, మనుషులు బండ్లలో ఎక్కిదిగు సందర్భములలోను వీధులలో బండ్లు నిలువవలసివచ్చును కాన అట్టి బండ్లపై పోలీసువారు కేసులు పెట్టుట అన్యాయమనిన్నీ, ఒంటెద్దు రెండెడ్ల బండ్లలో మోసుదగిన బస్తాలు, యిటికలు, పెంకులు, మొదలగువానిని రిక్షాబండ్లలో తీసుకవెళ్లకుండునట్లు నిషేధించవలెననియు, జట్కాబండ్ల ప్లాండులులోనే రిక్షాలుకూడా ఆపుటవల్ల ఉభయులకు సంఘర్షణ ఏర్పడుటవల్ల దానిని నివారింపవలెననియు, ఇంకను మరికొన్ని తీర్మానములు కావించిరి. (ఉ. వి.)

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు ఎన్నికల తగాదాలవిచారణ

విచారణకర్త తిరపున శ్రీ రావూరి రంగారావుగారిట్లు వ్రాయుచున్నారు:—

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘ ఎన్నికల సందర్భమైన విచారణ జరుగు ప్రదేశమును గురించి గుడివాడ తాలూకా వాస్తవ్యులు కొంతమంది తమకు ప్రస్తుతముగల వ్యవసాయపు పనులయిబ్బందులను తెలుపుచూ యీవిచారణను గుడివాడలో జరుపవలసినదని కోరినందున యీక్రింది యేర్పాట్లు చేయబడినవి.

1 4-7-40 పగలు 2 గంటలకు జిల్లా కాంగ్రెసుసంఘ కార్యాలయము, బందరులో బందరు పట్టణము, బందరుతాలూకా దివితాలూకాలకు సంబంధించిన విచారణ జరుగును. ఆయా ప్రదేశములకు సంబంధించిన వ్యక్తులు పోలింగు ఆఫీసర్లు బందరుకే రావలెనని ప్రార్థన.

2 5-7-40 పగలు 11 గంటలకు గుడివాడ రహదారీ బంగళాలో, గుడివాడ పట్టణము గుడివాడతాలూకాలకు సంబంధించిన విచారణ జరుగును. ఆయా ప్రదేశములకు సంబంధించిన వ్యక్తులు పోలింగు ఆఫీసర్లు గుడివాడకు రావలెనని ప్రార్థన.

అప్పటికిజిల్లా ఎన్నికోద్యోగియు, జిల్లాసంఘ ప్రధాన కార్యదర్శియు యీరెండు ప్రదేశములకు నూ రావలెనని ప్రార్థన.

ఆంధ్ర విశ్వవిద్యాలయము

చెన్నరాజధానియందు భూమి తనఖా బ్యాంకుల గూర్చి వ్యాసము వ్రాసినందుకు శ్రీ యం. ఆర్. అప్పారావుగారికి యం. ఏ. డిగ్రీయును, హేతువాదములలో తిప్పల విచారణ గూర్చి వ్యాసము వ్రాసినందుకు శ్రీ డి. రామకృష్ణయ్య యం. ఏ గారికి పి. హెచ్. డి. డిగ్రీయును ఆంధ్ర విశ్వవిద్యాలయపు సిండికేటు ప్రదానం చేసెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీసు)

లండను మారకము

లండను, జూన్ 29

తేదీ	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02 1/2	4.02-1/2
	టు 4.02 1/2	టు 4.02 1/2
లండను - ప్యారిసుకు	176.1/2	176-1/2
	టు 176 3/4	టు 176-3/4
,, లెల్లిసుకు	—	—
,, మాడ్రిడ్	37 70	37.7
,, మాంట్రియల్	4.43 4.47	4 43 4 4
,, ఆమ్స్టర్‌డమ్	—	—
,, బ్రుస్సెల్సుకు	—	—
,, మిలాన్	—	—
,, బరట్‌కు	17.75/17.85	17.75/17.85
,, బొంబాయి (కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయికి (వి)	1/3-1/32	1/3-1/32

(విక్రేతలు

వేరుసెనగ

(రూటరు) లండను, జూన్ 29 —

కోరమాండల్ తీరపు	కడపటిధర	నేటిధర
వేరుసెనగ టన్ను 1-కి		
పా.	16-0-0 Quoted	16-0-0 Quoted
జూలై	16-0 0 Quoted	16-0-0 Quoted

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 29 —

	కడపటిధర	నేటిధర
జూలై	10.27	10.21
మధ్యరకము హోజు	10 85	10.78
జూలై (క్రొత్త కంట్రాక్టు)	10.50	10.4
అక్టోబరు ,, ,,	9 20	9 19

(జూనుకు

అవిసెనూనె

లండను, జూన్ 29

	కడపటిధర	నేటిధర
పొట్టుతీసినది లండన్-హాండ్రెడ్ వైటు అవిసెనూనె	46/-	46/-

లండన్ ధాన్యాదులు

(రూటరు) లండను, జూన్ 29 —

టన్ను,	కడపటి	నేటిధర
టోరియా చేప్ సీడు	15-2-6 Quoted	జూన్-జూలై 15 2 6 Quoted
ఆముదపుగింజలు బొంబా

ఆంధ్రపత్రిక

1940 సం॥ జూన్ 30 తేది ఆదివారము

మహాత్ముడు వైస్రాయితో మాట్లాడి మరలివచ్చుట

ఇటలీ ప్రధానిని చంపబడుట

బ్రిటనుపై శత్రువిమానములు

నష్టము అతినల్పముగా నుండుట

ఒక శత్రు విమానము కూల్చబడుట

(రూటరు)

లండను, జూను 30:—

రాత్రి శత్రువిమానములు రోస్తా దాటినవి. విమాన ధ్వంసక రక్షణలు పనిచేసినవి. అని విమాన మంత్రివర్గ ప్రకటన తెలుపుచున్నది.

శత్రు విమానము లని అనుకొనబడినవి ఇంగ్లాండు ఆగ్నేయభాగమున ఎగిరిన శబ్దము వినవచ్చినది.

జెర్సీ, గ్వెర్నసీపై తిరిగి దాడి

లండను, జూను 29:—

ఇవాళ జర్మను విమానములు మరల జెర్సీ, గ్వెర్నసీ పైకి వచ్చినవి. మర ఫిరంగుల ప్రయోగము కొంత జరిగిన దని అన్నారు. కాని నష్టమేమి కలుగలేదు.

ముందు జరిగిన విమానదాడులలో గ్వెర్నసీలో 29 మంది హతులైనారు. జెర్సీలో 9 మంది హతులయినారని ఆశ్రయ పట్టిక బట్టి తెలుస్తున్నది.

దక్షిణవేల్సులో నష్టము

దక్షిణవేల్సులో విస్తృతమైన భాగమునమీద జరిగిన విమానదాడిలో హతులు కనరని యిప్పుడు తెలుపబడుచున్నది.

స్కాట్లండు ఈశాన్యమున ఒక బాంబు

స్కాట్లండు ఈశాన్యభాగమున ఒక శత్రువిమానము తిరిగి ఒక బాంబు వేసినది. కొన్ని కిటికీలు బద్దలైనవి. అంతే మరేమీ నష్టము కాలేదు.

ఇంగ్లాండు నైరుతిభాగమున

ఇంగ్లాండు నైరుతి భాగమున విమానములు చాలా యెత్తున యెగురుచుండగా చూచి, విమానధ్వంసక ఫిరంగులు ప్రేల్చబడినవి. ఒక శత్రు బాంబరును బ్రిటిషు పోరాటవిమానములు కూల్చినవని గృహపడిన వార్త వచ్చినది

ఒక శత్రుబాంబరును కూల్చుట

ఇవాళ ఉదయం స్కాట్లండు కోస్తా ప్రాంతమున ఒక శత్రుబాంబరును బ్రిటిషు విమానములు కూల్చినవని విమాన మంత్రివర్గమువారు ప్రకటించుచున్నారు. నిన్న రాత్రి జరిగిన విమాన దాడులలో నష్టము అతిస్వల్పముగా నుండినది. అయిదుగురికి గాయములైనవి అందులో ఇద్దరికి స్వల్పము అని ఆఖరున వచ్చినవార్తలబట్టి తెలుస్తున్నదని దేశభద్రతామంత్రివర్గమువారు తెలుపుచున్నారు.

జర్మను విమానముల కష్టములు

ఫ్రాన్సుపతనముతర్వాత బ్రిటను మీద జర్మనులు జరిపిన విమానచర్య బ్లీట్జుక్రీగు (మెరుపు యుద్ధము) కు చాలా తిక్కువగా నున్నది. ఆలాంటి మెరుపు యుద్ధము బహుశా ఈదేశముపై దండయాత్రకుముందు, దానితోపాటు నిష్ఫలయముగా జరుగగలదని ఎంచుకొనవచ్చును అని రూటరువిమానవిలేఖరి వ్రాయుచున్నాడు.

చీకటిఘడియలలోనే, వ్యవహరిస్తూ ఆజర్మను విమానచర్యలు చాలావరకు పరిశోధనాత్మకముగ నుండినవి. రాత్రివేళశత్రుదేశముపై విమానదాడులు జరుపుటలో ఉత్సుకాభి (జర్మనువిమానదళము) బ్రిటిషువిమానదళమున్న అనేకసెలలు వెనకబడినది. చీకటిపడిన తర్వాత బ్రిటనుయొక్క విమానదాడి రక్షక సన్నాహములు ఎలాగుండేది తెలిసికొనడానికి అవి చాలా మెల్లగా ప్రారంభించినవి. ఈసన్నాహములు క్రమేణ పెరిగి, ఇప్పుడు బలిష్టముగ నున్నవి. అవి కలిసి ఇప్పుడు చక్కగ పనిచేయుచున్నవి జూన్ 19 తిరువాత శత్రువిమానములు ఎనిమిదిమారులు వచ్చినవి. అవి విమానధ్వంసక ఫిరంగి సైనికుల చేత ఇటు అటు తరుమబడినవి పోరాటవిమానములు వాటిని అల్లరి పెట్టినవి. సర్చిలైటు జట్లు వాటిని తమ కాంతులలో నిలిపిచేసినవి. మరఫిరంగులు, గుండ్లు ఒకటి తరువాత ఒకటి వాటిపై కురిపించబడినవి జర్మను విమానదళములు కరిగి పాఠశాలలో పాఠాలు నేర్చుకొనుచున్నవి పాపము, 21 జట్లు మాత్రము ఇక ఏమీ నేర్చుకొనలేవు. వారి విమానములు కూలినందున మరణించిరి. లేదా ఖైదుచేయబడిరి. వారి జీవితము అలా అంతమైనది. ఇప్పుడు జర్మను విమానములు సర్చిలైటు తప్పించుకొనవలెనని చాలా ఎత్తున ఎగురుచున్నవి. వాటి బాంబులవల్ల ఎక్కువనష్టం కలుగుటలేదు. ప్రేలుడు, చిచ్చు బాంబులు బయళ్లలో, బంజరు భూమిలో పడుచున్నవి. మిలిటరీ లక్ష్యములకు ఏమీ నష్టము లేదని అధికారి ప్రకటనలు తెలుపుచున్నవి. లఘువాహనారి కొట్టి పరుగెత్తే ధారులకు ప్రత్యేకాన్నయముగా బ్రిటిషువిమానదళము పగలు రాత్రి తిరిగి జర్మనీని, ఇటలీని అమిత నష్టము కలుగజేసినవి.

ఎరిత్రియాపై విమానదాడి

ఇటలీ మూనెడుగ్రామములు తగులబెట్టబడుట

బ్రిటిషు విమానములు సురక్షితముగా తిరిగివచ్చుట

(రూటరు)

కైరో, జూన్ 29:—

బ్రిటిషు విమానదళమువారి అధికారప్రకటన ఇట్లు తెలుపుచున్నది:—

నిన్న ఎరిత్రియాలోని మకాకాదగ్గరనున్న బాంబులగుట్టలపైన జయప్రదంగా దాడులు జరుపబడినవి. మూనెడుగ్రామములపై క్రిందుగా ఎగిరి, బాంబులువేసి, మరఫిరంగులుకాల్చి దెబ్బలుతీయబడినవి. అయిదుఘంటల తర్వాతి, ముఖ్యమైన మూనెడుగ్రామము మండుచునేయుండినది. తిక్కినవి మండి పూర్తిగా నాశనమైనవి. ఈ విమానాశ్రయములలోఉండే పెట్రోలు సరుకులలో ఎక్కువభాగము నాశనమొనర్చబడినదని నమ్మకము. బాంబులగుట్టలపై గూడ అదేవిధముగ బాంబులు వేయబడినవి. అతితీవ్రమయిన ప్రేలుళ్లు జరిగినవి. సమీపమున నున్న సైనిక కుటీరములకు విస్తారముగా బాంబులు తగిలి, నష్టము కలిగి, మండుచుండినవి. మన విమానములన్నీ భద్రముగా నున్నవి.

పశ్చిమయెడారిలో, ఎల్‌సుబ్బివిమానాశ్రయముపై గట్టిదెబ్బ తీయబడినది. బాంబులు కుటీరములమధ్య ప్రేలినవి. మూనెఎక్కించుకొనేచోట విమానములు చేరినవి. పెద్దపెట్రోలుమంట రేగినది. పొగచేయిఅడుగుల ఎత్తువరకు లేచినది.

తర్వాత తీసినఫోటోలనుబట్టిచూడగా విమానగుడారములపైనను, మూనె ఎక్కించుకునే చోటులపైనను కేరుగా దెబ్బలు తగిలినట్లు తెలిసినది. శత్రువు ఏమరుపాటునుండెను. మనకు జననష్టము ఏమీలేదు.

శత్రువిమానదాడి

మెర్సమాట్రూపై శత్రువు విమానదాడి జరిపెను, అనేకబాంబులువేసెను. కాని నష్టము స్వల్పమే. ఒక శత్రుబాంబరు కూల్చబడినది.

నీటివిమానపరిశీలన దళమొకటి శత్రుజలాంతర్గామిని గుర్తుపెట్టి దానిపైబాంబులు వేసెను కాని ఏమైనదో తెలియదు.

మాల్టాపై విమానదాడి యత్నము

శత్రువు పారిపోవుట

(రూటరు)

కరాచీ, జూన్ 29:—

నిన్న మాల్టాపై దాడి తీయబడు శత్రుబాంబరు రెండుమార్లు ప్రయత్నించినవి.

మొదటిజట్టు మధ్యాహ్నము 1-15 కు చాలా ఎత్తున ఎగురుతూవచ్చినవి. కాని మేఘాల చాటునుండి బ్రిటిషు పోరాట విమానములు దూకగానే అవిపారిపోయినవి. ఒక శత్రు బాంబరుకు చాలా నష్టము కలిగినది. అది సముద్రములో కూలినదని అనుకొంటున్నారు.

తిరుగ రాత్రి 7-30 కు మాల్టా ద్వీపమును సమీపించిన శత్రుబాంబర్లు ప్రతిఘటన రాకముందే తోకచూపి పారిపోయినవి.

నష్టమేమీ కలుగలేదు. రెండుదాడులలో ఎవరికినీ దెబ్బ తగులలేదు.

ఏడెనుపై బాంబులు

ఏడెను, జూను 29:—

శత్రువిమాన మొకటి మధ్యాహ్నము 12 45 కు ఏడెనుపైకివచ్చి, బాంబులు వేసినది. నష్టమేమీ కలుగలేదు, ఎవరికినీ దెబ్బతగులలేదు.

బ్రిటిషు విమానచర్యలు

లండను, జూన్ 29:—

బ్రిటనుచుట్టునను, ఈశాన్యమున స్కాండినేవియావరకును నిన్నకోస్తావిమానములు రక్షణ, పరిశీలనకార్యములను చేసినవి. మనవిమాన మొకటి తిరిగి రాలేదు. మనబాంబర్లు రాత్రి ఫ్రాన్సు, హాలెండు, జర్మనీలపై పనిచేసినవి రసాయన కర్మాగారములకు, గూడ్సుకొట్టారులకు, కొలతరాకపోకలకు, విమానాశ్రయములకు చాలా నష్టము కలిగించబడినది.

ఉదయమున కోస్తావిమానములు తిరిగి విల్లెంనూర్డు హార్బరుపై దెబ్బతీసినవి. సామగ్రికొట్టునకు, విద్యుచ్ఛక్తిస్థానమునకు అగ్గిపెట్టినవి. మన విమానములు పగలు రాత్రిచర్యలనుండి భద్రంగా తిరిగివచ్చినవి.

మిడ్లాండ్సులో బాంబులు పడుట

లండను, జూన్ 30:—

శత్రువులని భావింపబడిన విమానములు ఇంగ్లాండు ఈశాన్య, ఆగ్నేయభాగములపైనను, మిడ్లాండ్సుపైనను తిరిగినవని అర్ధిల్లాలమండి వార్తలు వచ్చినవి. మిడ్లాండ్సులో కొన్నివిమానములు చేయబడినవి కాని, నష్టమేమీ కలుగలేదట.

మార్షలు బల్బోగారు హతులగుట

ఇటలీ విమానదళమును సృష్టించిన వీరుడు

అతనిబంధువు లిద్దరుకూడ విమానయుద్ధంలో కూలుట

(రూటరు)

బెర్లిను, జూన్ 29:—

లిబియా గవర్నరు జెనరలు మార్షలు బల్బోగారు విమానయుద్ధములో హతులైరని రోము నుండి వార్తలు వచ్చినట్లు అధికారవార్తా సంఘము తెలుపుచున్నది.

నిన్న టోబ్రూకుమీద శత్రువిమానములు బాంబులు వేసినప్పుడు, బల్బోగారి విమానము మండుచూ కూలినది.

రోము, జూన్ 29:—

మార్షలు బల్బోగారు మరణించిరని ప్రత్యేక ప్రకటనలో అధికారరీత్యా తెలుపబడినది ఆ ప్రకటన ఇట్లున్నది:— "టోబ్రూకుమీద శత్రువులు బాంబులు వేయుచుండగా మార్షలు బల్బోగారు నడుపుచుండిన విమానమునందుచూ కూలినది. మార్షలు బల్బోగారును, వారి విమాన సిబ్బందినీ హతులైరి

బంధువులతోకూడ 10 మంది హతులగుట

మార్షలు బల్బోగారివిమానము కూలగా హతులైన 10 మందిలో వారి అన్నకొడుకును, గూడ మరదియు ఉండిరి. మార్షలు బల్బోగారు, సిబ్బంది నలుగురు గాక, ఆ విమానములో టోబ్రూకుకు తమవిధులను నిర్వరించడానికి వెళ్లుచుండిన అయిదుమంది ప్రయాణికులు ఉండిరి. హతులైన ప్రయాణికులలో త్రిపోలీలోని ఇటాలియను కౌన్సలు జెనరలు ఒకడు,

దుఃఖ ప్రదర్శనము

మనులోనీగారి ఆజ్ఞానుసారము, నేపును, సోమవారంనాడును, అన్ని ప్రభుత్వ భవనములపై పతాకములు సగముయెత్తున నుంచబడును. ఫాసిస్టు పక్షముయొక్కయు, అన్ని ఫాసిస్టు సంస్థలయొక్కయు కార్యాలయముల యందు పార్టిచిహ్నములు నల్లని బట్టలతో కప్పబడును.

ఇటలీ విమానదళ సృష్టికర్త

లండను, జూన్ 29:—

ఇటలీ విమానదళ సృష్టికర్తయు, ఇప్పుడు లిబియాలోని ఇటలీసైన్యానాయకుడునైన మార్షలు బల్బోగారు బ్రిటిషువిమానములతో యుద్ధమందు హతులైనట్లు వార్తలు వచ్చినవి.

బ్రిటిష్ రాయబారి కార్యాలయముపై జపాను బాంబులు

బ్రిటిషు రాయబారికి అపాయము కలుగలేదు

చుంకింగు, జూను 28:—

చుంకింగులోనున్న బ్రిటిషు రాయబారి కార్యాలయముపై జపాను విమానములు బాంబులను వేసెను. చుంకింగు నగరము మీదను దారి పశ్చిమ పరిసర ప్రాంతములమీదను బాంబులు వేయబడెను. బ్రిటిషురాయబారికార్యాలయమునున్న బ్రిటిషు కౌన్సలు జనరలు కార్యాలయమునున్న తగులబడెను. బ్రిటిషు రాయబారియగు సి. యం. బ్రాడ్‌మీడ్‌గారును, ఆయనయొక్క సైనిక సహాయాధికారియగు మేజరు మిల్లారుగారును కందకములలో దాగుకొనియుండిరి వారికేమియు దెబ్బలు తగులలేదు. వారి కార్యాలయములు వాసయోగ్యములు కాకుండా పాడైపోయినవి. చుంకింగులోని అమెరికను మైత్రికేస్థమిషను ఆస్పత్రిమీదకూడా బాంబులుపడి చాలా నష్టమయ్యెను. (రూటర్)

ఉభయ ఐర్లండుల ఏకీభావము

డివెలరాతో సహకారమునకు మరాతులు

అల్బనీరు ప్రధాని ప్రకటన

(రూటరు)

లండను, జూను 29:—

శత్రు దౌర్జన్యాన్ని ప్రతిఘటించడానికి సమష్టిరక్షణపద్ధతిలో ఉత్తర ఐర్లండు, ఐరు చేరంలెవన్న సూచనకు ఉత్తర ఐర్లండుప్రధాని క్రెయిగావను ప్రభువుగారు కౌంటీడౌనులో ఒక సభలో ప్రసంగించుచూ జవాబిచ్చిరి.

యుద్ధప్రారంభమున అఖిల ఐర్లండు పార్లమెంటు ఉండియున్నట్లయితే, అఖిల ఐర్లండు తాటస్థ్యమును బ్రిటను ఎగరొక్కనవలసి వచ్చెడిది, బ్రిటిషు నేలమీద బ్రిటిషు సైన్యము లు అడుగు పెట్టడానికి వీలుండెడిది కాదు, అని ఆయన చెప్పెను.

యుద్ధానికి కింగ్డం బ్రిటిషు సామ్రాజ్యములో సంపూర్ణ భాగస్వామ్యమిచ్చు ఉత్తర ఐర్లండు రాజ్యాంగ ప్రణాళికలో ఏ మార్పు కూడా చేయడానికి తాముంగీకరించమని ప్రభువుగారు చెప్పిరి. కాని, బ్రిటను బ్రిటిషు సామ్రాజ్యము పక్షమున డివెలరా నిలచి ఐరువండి జర్మను, ఇటాలియను ప్రతినిధులను పంపివేస్తే దేశరక్షణ విషయంలో డివెలరాతో సన్నిహిత సహకార మొనర్చుటకు తాము సిద్ధముగానున్నామని కూడా క్రెయిగావను ప్రభువుగారు చెప్పిరి.

ఇటలీడిస్ట్రాయరు, రెండు జలాంతర్గాములు నాశనం

బ్రిటిషు నౌకాదళచర్యలు

(రూటరు)

కైరో, జూన్ 29:—

మధ్యధరా సముద్రములో ఒక శత్రు డిస్ట్రాయరును బ్రిటిషు నౌకాదళము ముంచినది. నిన్న రాత్రి బ్రిటిషు యుద్ధనావలు మూడు శత్రు డిస్ట్రాయర్లను చూచినవి. శత్రునావలు అతి వేగంగా పారిపోయినవి. ఒకటి ముంచబడినది. తక్కిన రెండు చీకటిలో తప్పించుకొని పోయినవి.

అడ్మిరాల్టీవారి ప్రకటన

లండను, జూన్ 29:—

అడ్మిరాల్టీవారుచేసిన ప్రకటనలో ఇట్లు చెప్పబడినది. నిన్న మూడు ఇటాలియను డిస్ట్రాయర్లను చూచినట్లు బ్రిటిషు పరిశీలన విమానములు తెలిపినవి. ఈ భోగట్టానుబట్టి వెళ్లి వన తేలికనావలు శత్రునావలు ఉండేస్థలము కనిపెట్టి, పరుగెత్తి పోరాటములో దూరమునుండి ఒక శత్రు డిస్ట్రాయరును ముంచివేసినది. బ్రిటిషు వారికి ప్రజానష్టము కలిగినదని అనుకొనవానికి కారణములేదు.

రెండు శత్రుజలాంతర్గాముల నాశనము

తూర్పు ఇండీసులోని సర్వసేనాని తదితరములకు కలిగిన మరికొన్ని విజయములను తెలుపుచున్నారు. మరిరెండు ఇటాలియను జలాంతర్గాముల నాశన మొనర్చబడినవని అడ్మిరాల్టీవారి ప్రకటన.

బ్రిటిషుజలాంతర్గామి నష్టము

బ్రిటిషుజలాంతర్గామి "గ్రాంపస్" రావలసి చాలకాలమయినది. అది నష్టమైనదని భావించవలెనని అడ్మిరాల్టీవారు తెలుపుచున్నారు.

డచ్చి యీస్టు యిండీసు దీవులు

జపానుప్రభుత్వపు కోరికలు

టోకియో, జూన్ 28:—

జపాను విదేశాంగ కార్యదర్శియును, జపానులోనున్న హాలండు రాయబారియును కలిసి నేడు మాట్లాడుకొనిరి. హాలండుదేశానికి చెందిన యీస్టుయిండీసు దీవులనియమై మాట్లాడిరి

ఆ దీవులలోని ముడిసరకులు జపానుకు ముఖ్యంగా కావలసియున్నవని జపాను ప్రభుత్వము తన కోరికను తెలియజేసెను. ఆదీవులలోనున్న జపాను వర్తకులయొక్కయు జపాను పౌరులయొక్కయు హోదా యెట్టిది అను విషయమునందు సందేహములు పరిష్కరించుకోబడెను. (రూటరు)

రేనోగారికి బలమైన గాయములు

దక్షిణ ఫ్రాన్సులో మోటారు ప్రమాదము

డాక్టర్లు నిదానమును రెండుదినములు ఆపియుంచుట

(రూటరు)

బోర్డో, జూన్ 30:—

పూర్వము ఫ్రెంచి ప్రధానిగా నుండిన రేనోగారికి మోటారుప్రమాదములో తలమీద బలమైనగాయములు తగిలినవని మాంటుపెలియరు నుండి వార్త వచ్చినది.

డాక్టర్లు నిదానమును

మోట

ప్రమాదము చిక్కుకొన్న రేనోగారిని పరీక్షించిన డాక్టర్లు తమ నిదానమును 48 గంటలవరకు ఆపియుంచిరి. ఆయన ప్రాణానికి ఉపద్రవము లేదని అనుకొంటున్నారు. ప్రమాదము జరిగినప్పుడు రేనోగారు స్వయంగా మోటారు నడుపుచుండిరి. ఆ మోటారు చెట్టుకు కొట్టుకొని, రస్తాప్రక్కన నున్న గుంటలోనికి దొర్లినది. అని బోర్డోనుండి హవాస్ ఏజెన్సీ తెలుపుచున్నది.

పరాసు పరాజయానికి కారణాలు

గాలీసేనాని అభిప్రాయం

ప్రాత యుద్ధపద్ధతులతో క్రొత్తపద్ధతుల నెదుర్కొనుట

లండను, జూను 29:—

"పరాసు సైన్యములు, యుద్ధ చేసే తమ పరాక్రమం చూపించుటకు అవకాశము లేకుండనే ఓడిపోవలసి వచ్చింది" అని గాలీసేనాని అభిప్రాయమని, ప్రొఫెసరు సారటుగారు, నేడు లండనులో ఒ[illegible] సభయందు ప్రసంగించుచు చెప్పె

[illegible]గారు, పరాసు సైనికకళాశాలలో అధ్యాపకులలో నొకరు.

తొలినిటేల గాలీసేనానికలసి సంభాషించుచు పరాసుఓటమికి కారణమేమని ప్రశ్నించితిని నేనియు, దానికి అతడు సమాధాన మొసగుచు పై విధముగ నుడువుచు, ఈ క్రింది కారణముల దెలిపెనియు సారటుగారు నుడివిరి. ఈ యుద్ధంలో ఘమారు 60 వేలకంటె ఎక్కువమంది పరాసు సైనికులు మరణింపలేదు. బహుశా 300 వేల మందివరకును గాయపడియుందురు. మొదటి రోజులలో బెల్జియమునందు (ప్రాంసునందు 350 వేలమంది పరాసుసైనికులు ఖైదీలుగా చిక్కుకొనబడిరి. తరువాతిజరిగిన యుద్ధంలో 600 వేలమంది ఖైదీలైయుందురు. దీనిని బట్టి చూస్తే పరాసు సైన్యం అసలు యుద్ధము చేయలేదనే తోస్తుంది. ఇందుకు కారణం పరాసు సైన్యాల ధైర్య పరాక్రమాలే లోటుగారు. పరాసు ఉన్నతసైనికాధికారులు, 1914 సం॥ పు యుద్ధపద్ధతులతో 1940 సం॥ పు క్రొత్త జర్మను యుద్ధపద్ధతుల నెదుర్కొనే ప్రయత్నించుటే ఈ పరాజయమునకు కారణం

ప్రాంసులోజరిగిన ఈ యుద్ధ ఫలితమునుండి ముఖ్యంగా నేర్చుకోవలసిన దేమిటనగా, సివిలు ప్రజలు యుద్ధమున కలియకుండ దూరముగనుండవలెను. ఇంగ్లాండులోని ప్రజలు, అధికారులాపసు ఉత్తరువులను సూచనలను శిరసావహించి అనుసరించినయెడల, తాము చూచినదానిని వినినదానిని తమహృదయంలోనే వుంచుకొని, తమ ఇండ్లలోనే కూర్చొనియున్నయెడల నివిలియనుల మరణము లెక్కువగ నుండెవు శత్రువులు బరువైగిందు యంత్రసాధనములు యెక్కువ ఉపద్రవములు గాజాలవు. (రూటరు)

ఇచాంగులోని విదేశీయుల క్షేమము

జపాను అధికారులు ప్రకటించిన విషయములు

టోకియో, జూను 28:—

జపాను విదేశాంగ కార్యాలయాధికారి యిట్లు నెల్లడించిరి:—

ఇచాంగులోనున్న సుమారు 60 మంది విదేశీయులు క్షేమంగా ఉన్నారు. అచటనున్న విదేశీయుల భవనములు వర్తక సంస్థలు మిషనరీల పాఠశాలలు నిరుపద్రవంగా ఉన్నవి. యుద్ధము జరుగుచున్నను నిరపాయముగా నున్నవి. (రూటరు)

[illegible]కు పెద్ద దెబ్బ

రుమేనియా ఆక్రమణపై అమెరికాప[illegible]

ఈ

సమ[illegible]

[illegible] ప్రకటించినది:—

ప్రపంచ రాజ్యముల పంపకము విషయమై హిట్లరు గావించుచున్న ఆలోచనలకు స్టాలిను అడ్డుపుల్ల వైచెనని వ్యవహరించుచున్నది దీనివల్ల బర్లినుఅధికారులకు తీవ్రమగు ఆందోళనకలిగినది. బాల్కను రాజ్యములలో ఎట్టి కలత ఉదయింపకూడదని హిట్లరు మనులోనీలు గావించుకొనిన సంకల్పము నిరుపయోగమైనది. రష్యా కూచర్యకల్లు బాల్కనురాజ్యములు కలతచెంది ఆందోళనకు గురిమైనవి. బ్రిటనుతో యుద్ధము ప్రారంభింపహిట్లరు సిద్ధపడుచున్న ఈ సమయమున దాస్యబినది, రుమేనియానూనెగనులపై పునకు రష్యా నేనలు దాడివెడలుట నాజీలకు ఎంతటి ఆందోళనము కలుగజేయునో వేరుగ చెప్పనక్కరలేదు.

రుమేనియా పత్రికల విమర్శలు

బుకారెస్టు, జూను 30 —

బెసరేబియా కోల్పోయిన రులకు బుకారెస్టు పత్రికలు ఒక వైపున విచారము తెలుపుచు ఓర్పుతో యీ నష్టమును భరింపవలయునను అభిప్రాయములను ప్రకటించుచున్నవి. రుమేనియాకు జరిగిన అన్యాయము జర్మని పరోక్షముతో త్వరలోనే తొలగింపబడగలదను నమ్మకమును నాజీ సానుభూతిగల క్యులెంటలు పత్రిక ప్రకటించుచున్నది

ఆక్రి[illegible]

28 వ తేది
బెసరేబియా [illegible]
29 వ తేది మధ్యా[illegible]
ము ముగిసినదనియు
సరించి రుమేనియా సేనలు
వదలివచ్చుచున్నవనియు
శాఖాధికారులు ఒకప్ర[illegible]

మరికొ[illegible]
రష్యా

రష్యాప్రభుత్వము
లను కోరుచున్నియు, బ
కోరుచున్నియు రుమేని
భవపడుచున్నారు. ఇ
మాల్టావుగారు కోరిన
జిల్లా ప్రవేశించినవి ఈ
లమంది ప్రజలు రష
బడిరి. ల[illegible]రు పై
రెండునగరములు రష్యాలో చేరిపోయినవి.
ప్రస్తుతమురుమేనియాప్రభుత్వము ప్రజలు ఏమియు చేయుటకు వీలులేదనియు, కొంతకాలము ఓపిక పట్టి దేశపుఆర్థిక పైనిస్థితిని చక్కదిద్దుకొని జర్మనిసహాయముతోడను ప్రతిక్రియ జరుగవలయునను అభిప్రాయము వ్యాపించుచున్నది.

రష్యాసేనలు హద్దులోపలికి తిరిగివచ్చుట

రష్యాప్రభుత్వము నూచించిన రములు దాటిపోయి రష్యాసేనలు మరలకు తిరిగివచ్చినవని స్టీఫెనిలెనిం[illegible]టింపబడినవి.

బ్రిటిష్ రాయబారి కార్యాలయములో బాంబు

ఒక చైనావానికి గాయములయ్యెను

పీకింగు, జూన్ 28:—

నేటి యుదయము పీకింగులోని బ్రిటిష్ రాయబారి కార్యాలయ భవనపు [illegible]లోపలనుండు విసరివేయబడెను అని ప్రభు[illegible]గా ప్రేలెను. పనివాడు ఒక చైనావానికి దెబ్బలు తగిలెను. నుండు విసరిన వాడు తప్పించుకొని పారిపోయెను.

(రూటరు)

Printed & Published by S. Sambha Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thamba Chetty St., Madras.